POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)


**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly **BADAR** Qadian **Telugu**

సంపుటి 3
సంచిక 1-2
వార్షిక చందా 300/-రూ॥

www.akhbarbadrqadian.in

04-11 జనవరి 2018, 16-23 రబిఉస్సాని 1439 హి.ఖ, 04-11 సులహ్ 1397, హి.శ,


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

ఓ యూరప్ నీవు కూడ శాంతియతముగా లేవు.ఓ ఆసియా నీవు కూడ సురక్షితముగా లేవు. ఓ ద్వీపవాసులారా! మీ కల్పిత దేవుడు మీకు సహాయము చేయడు.నేను పట్టణములు కూలుటను చూస్తున్నాను, నివాసస్థానాలు ఎడారులుగా కనిపిస్తున్నాయి.

అల్లాహ్ కోపంగించుటలో సున్నితత్వాన్ని పాటిస్తాడు, పశ్చత్తాపపడుము నీవు కరణించబడుతావు. అల్లాహ్‌ను వదులువాడు మనిషి కాదు ఒక కీటకముతో సమానం, అతనితో భయపడనివాడు సజీవుడు కాదు నిర్జీవుడు.

**ఉపదేశములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

105 వ నిదర్శనము: ఒకసారి నా సోదరుడు మిర్జా గులాం ఖాదిర్ కొద్ది కాలమే అనగా పదిహేను రోజులు జీవించునని నాకు స్వప్నములో చూపబడింది. ఆ తరువాత అతడు తీవ్ర అనారోగ్యానికి గురైనాడు.అతడు శరీరం లో ఎముకలు కనిపించే విధముగా బలహీనపడిపోయాడు.మంచం పై కూర్చున్నా కూడ కనిపించరాని స్థితి. మలమూత్రాలు మీదనే చేసుకునేవారు. స్పృహ లేని స్థితిలో యుండేవారు. నా తండ్రి మీర్జా గులాం ముర్తజా గారు గొప్ప వైద్యులు వారు కూడ ఆశ వదిలించుకొని ఇక ఇతడు కొద్ది రోజులే బ్రతుకునని చేప్పారు. ఆ కాలంలో నాది యుక్త వయస్సు ప్రార్థన చేయు శక్తి నాలో యుండెను. అల్లాహ్ ప్రతి విషయము పట్ల సర్వశక్తులు గలవాడని విశ్వసించే స్వభావము నాది. వాస్తవానికి అతని శక్తులను ఎవరూ అంచన వేయలేరు. అతని వాగ్దానానికి విరుద్ధమైన, అతని గొప్పతనానికి వ్యతిరేకమైన మరియు అతని ఏకత్వానికి విరుద్ధమైన విషయములు తప్ప అన్నీ అతనికి సాధ్యమైన అంశములే. అందుచే నేను ఈ తీవ్ర అనారోగ్యపరిస్థితిలో కూడ అతని గూర్చి దువా చేయనారంభించాను.ఈ దువా ద్యారా నేను మూడు విషయములలో నా పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని భావించాను. మొదలు నా దువాను అల్లాహ్ స్వీకరిస్తాడా?దానికి నేను అర్హున్నెనా? రెండవది, హెచ్చరిక రూపంలో చూపబడిన స్వప్నము, దివ్యవాణీలలో ఆలస్యము జరుగునా?లేదా ? మూడవది,తీవ్ర అనారోగ్యానికి గురై అస్తిపంజరంగా మిగిలిన వ్యక్తి స్వస్థత పొందగలడా? లేదా? ఈ విధముగా ఆలోచిస్తూ నేను దువా చేయనారంభించాను.నా పై సర్వ అధికారాలు గల అల్లాహ్ ప్రమాణము, దువా చేయుటతోనే అతనిలో మార్పు కనిపించింది. ఆ రోజుల్లోనే అతడు హాలులో నడుస్తున్నట్లుగా నేను స్వప్నములో చూశాను. కాని అప్పుడు ఇతరుల సహాయం లేకుండ ప్రక్కకు తిరుగలేని పరిస్థితి. దువా చేస్తూ పదిహేను రోజులు గడిచింది. ఆ తరువాత అతనిలో ఆరోగ్య బహిర్గత లక్షణాలు కనిపించాయి. కొద్ది దూరం నడవాలని అతడు కోరిక వ్యక్తపరిచాడు. ఇతరుల సహయంతో నిలబడి కర్ర సహయంతో నడవసాగెను. తరువాత కర్రను కూడ వదిలిలేసి కొద్ది రోజుల్లోనే పూర్తి ఆరోగ్యాన్ని పొంది పదిహేను సంవత్సరాలు జీవించి మరణించారు. అల్లాహ్ తాలా అతని జీవిత పదిహేను రోజులను పదిహేను సం॥ రాలుగా మార్చినాడని ఈ సంఘటన ద్వార మనకు తెలియుచున్నది.ఇతడే మా దేవుడు, తన భవిష్యవాణులను తాను మార్చి పూర్తి చేయగల శక్తి గలవాడు. కాని మా వ్యతిరేకులు అల్లాహ్ కు ఆ శక్తి లేదని అంటారు.

106వ నిదర్శనము, ఒకసారి స్వప్నావస్థలో నేను అల్లాహ్ ను దర్శించాను. నేను కొన్ని సంఘటనలు ఇలా జరుగుతే బాగుండునని నా చేతితో కొన్ని భవిష్యవాణులు వ్రాసి సంతకం కొరకు ఆ కాగితాన్ని అల్లాహ్ ముందు ప్రవేశపెట్టాను. అల్లాహ్ తాలా ఆలస్యము చేయకుండా ఎర్రని సిరా పెన్నుతో సంతకం చేసినాడు. సంతకం చేసేముందు పెన్నులో సిరా ఎక్కువైనప్పుడు చిలుకరించుట్లుగా పెన్నును చిలుకరించి సంతకం చేసినాడు.అల్లాహ్ తాలా నేను కోరినట్లుగా ఆ విషయాల పై ఆమోదముద్ర వేసి నన్ను కరుణించిన విధానాన్ని చూసి నేను ఆశ్చర్యపోయాను.ఆ తరువాత నేను మేల్కొన్నాను.ఆ సమయంలో అబ్దుల్లాహ్ సన్నూరి గారు మసీదు గదిలో నా పాదాలు మసాజ్ చేస్తూ నా వెంటే వున్నారు.అతని కళ్ల ముందే పరోక్షంగా నా చొక్కా మరియు అతని టోపి పై ఎర్రని చుక్కలు పడ్డాయి. వింత ఏమనగా ఎర్రని చుక్కలు పడుట మరియు పెన్నును చిలుకరించుట క్షణం తేడా లేకుండా ఏకకాలంలో జరిగాయి. ఆధ్యాత్మికేతర వ్యక్తి ఈ రహస్యాన్ని నమ్మలేడు, అనుమానించును, దీనిని ఒక స్వప్నము కింద జతకట్టును. కాని ఆధ్యాత్మికత పరిజ్ఞానముగల వ్యక్తి దీనిని అనుమానించడు. ఇదే విధముగా దేవుడు నిర్జీవులను సజీవులుగా జేస్తాడు. ఈ వృత్తాంతాన్ని మొత్తం అబ్దుల్లాహ్ సన్నూరి గారికి వినిపించాను. ఆ సమయంలో నా కళ్లలో నుండి కన్నీరు ప్రవహిస్తుండెను. అబ్దుల్లాహ్ సన్నూరి గారు ఈ స్వప్నానికి ప్రత్యక్ష సాక్షి. దీనితో అతడు చాలా ప్రభావితం చెంది శుభంగా భావిస్తూ నా చొక్కా ను తీసుకున్నాడు. నేటికి అది అతని వద్ద గలదు.

107వ నిదర్శనము, భూకంపాలు సంభవించక ముందే భూమి పై తల క్రిందులు చేయు భూకంపాలు సంభవించునని నా తరుపున ఎన్నో సార్లు వార్తలు ప్రచురించబడినాయి. నా భవిష్యవాణి ప్రకారముగా సాన్‌ఫ్రాన్సిస్కో మరియు ఫార్మోసా వగైరా ప్రదేశాలలో సంభవించిన భూకంపాలు అందరికి తెలిసినవే. కాని ప్రస్తుతం 16 అగస్టు 1906న అమేరికా ధక్షిణ భూభాగం చిల్లీ రాష్ట్రం లో గొప్ప భూకంపం సంభవించింది. ఇది గతంలో సంభవించిన భూకంపాల కంటే తక్కువేమి కాదు. ఇది పదిహేను చిన్న పెద్ద నగరాలను, పట్టణాలను నాశనం చేసింది. వేలకొద్ది మంది మరణించారు. పది లక్షల మంది నేటికి నిరాశ్రయులుగా మిగిలి యున్నారు. ఇది నిదర్శనమెట్లగును, ఈ భూకంపాలు పంజాబ్ లో ఎందుకు రాలేదని బహుశ మూర్ఖులు ప్రశ్నిస్తారు.కాని దేవుడు పంజాబ్ కే కాదు సర్వ ప్రపంచానికి దేవుడని వారికి తెలియదు. మొత్తం ప్రపంచం కొరకు ఈ వార్తలు పంపినాడు, కేవలం పంజాబ్ కొరకే కాదు. దేవుని భవిష్యవాణీలను అన్యాయంగా తోసిపుచ్చడం, దేవుని సత్యాన్ని కప్పిపుచ్చాలనుకోవడం వారి దురదృష్టం. అయినా ఇలాంటి తిరస్కరణతో సత్యం దాగదు.

భూకంపాల గూర్చి అల్లాహ్ నాకు వార్తలనందిచాడు, ఆ భవిష్యవాణుల అనుసారముగా అమేరికాలో భూకంపాలు వచ్చినట్లే యూరప్ లో కూడ వచ్చాయి. అంతేగాక ఆసియా లో కూడ వివిధ ప్రదేశాలలో వచ్చును.అందులో కొన్ని అంతిమదిన దృశ్యాన్ని తలపించును. మరణాల వలన రక్తపు మడుగులు ప్రవహించును. ఈ మృత్యువు నుండి పక్షులు,జంతువులు కూడ తప్పించుకోలేవు. మానవ చరిత్రలో ఎన్నడూ లేని విధముగా భయంకర విపత్తు సంభవించును. అధిక ప్రదేశాలు గతంలో మానవ మనుగడ లేనట్లుగా తలపించును. దీనికి తోడు భూమ్యాకాశాల పై భయంకర విపత్తులు సంభవించును. ఇవి సాధారణమైన సంఘటనలు కావని ప్రతి వివేకవంతుడు గ్రహించును. వేధాంత గ్రంథాల ఏ పన్నాలో కూడ వీటి ప్రస్తావన కనిపించదు. అప్పుడు మానవునికి ఇది ఏం జరుగుతుందనే ఆందోళన కల్గును. కొందరు రక్షించబడుదురు మరికొందరు మరణింతురు. ప్రపంచం అంతిమదిన దృశ్యాన్ని చూచు ఆ ఘడియ చాలా దగ్గర్లోనే గలదు. తలుపులు తడుతున్నట్లు నేను చూస్తున్నాను. భూకంపాలు కాకుండ ఇంకా ఎన్నో భయంకర విపత్తులు బహిర్గతమగును. కొన్ని ఆకాశం నుండి మరికొన్ని భూమి నుండి. మానవుడు తన సృష్టికర్తను ప్రార్థించక ప్రాపంచిక విషయాల్లో మునిగిపోవుటయే దీనికి ప్రధాన కారణం. నేను అవతరించనట్లైతే ఈ విపత్తులు సంభవించుటలో కొంత ఆలస్యము జరిగేది. నా రాకతో దైవక్రోధ రహస్య ఉద్దేశ్యాలు చాలా కాలంగా రహస్యంగా వుండి నేడు బహిర్గతమైనాయి.అల్లాహ్ ఉపదేశించినట్లుగా పశ్చత్తాపపడువాడు రక్షణ పొందును.ఆపదలు రాకముందు భయపడువాడు కరుణించబడును.నీవు ఈ భూకంపాల నుండి రక్షించబడుదువా? ఉపాయాలతో నిన్ను నీవు రక్షించుకోగలవా? రక్షించుకోలేవు. ఆ రోజు మానవ చర్యలు సమాప్తియగును. అమెరికా వగైరా దేశాలలో భయంకర భూకంపాలు సంభవించాయి మీ దేశం దాని నుండి రక్షించబడునని భావించకుము. అంతకంటే భయంకర విపత్తులు నీకు తలపడుటను నేను చూస్తున్నాను. ఓ ఐరోపా! నీవు కూడ శాంతియతముగా లేవు.ఓ ఆసియా నీవు కూడ సురక్షితముగా లేవు. ఓ ద్వీపవాసులారా! మీ కల్పిత దేవుడు మీకు సహాయము చేయడు.నేను పట్టణములు కూలుటను చూస్తున్నాను, నివాస స్థానాలు ఎడారులుగా కనిపిస్తున్నాయి. ఆ ఏకేశ్వరుడు కొంత కాలం వరకు సహనం వహించాడు. అతని కళ్ళ ముందు అసహ్యకరమైన పనులు చేయబడ్డాయి.అయినా అతడు సహించాడు, కాని ఇప్పుడు అతడు కోపంగా తన రూపాన్ని ప్రదర్శించును. ఆ సమయం ఆసన్నమైనదని వినగల్గినవారందరు వినండి. దేవుని శరణసన్నిధిలో అందరిని ప్రోగు చేయుటకు నేను ప్రయత్నించాను. కాని భాగ్యములో వ్రాసిపెట్టినది తప్పక జరిగి తీరును. ఈ దేశానికి కూడ అపద చేరువలో గలదని నేను సత్యప్రవచనం చేస్తున్నాను. నూహ్ కాలం నీ కళ్ళ ముందుండును. లూత్ భూ సంఘటనను నీవు స్వయముగా తిలకింతువు.అల్లాహ్ కోపంగించుటలో సున్నితత్వాన్ని పాటిస్తాడు, పశ్చత్తాపడుము నీవు కరుణించబడుతావు. అల్లాహ్‌ను విడుచువాడు మనిషి కాదు ఒక కీటకముతో సమానం, అతనితో భయపడనివాడు సజీవుడు కాదు నిర్జీవుడు.

**(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 265)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం:- (మొదటి భాగం)

**వ్యాసం: దైవ మార్గములో ఖర్చు చేయుడం.**

వ్యాసకర్త: **మౌలాన అతావుల్ ముజీబ్ రాషిద్**

(ఇమాం మస్జిద్ ఫజల్ లండన్)

అల్లాహ్ తాలా మానవున్ని ఈ ప్రపంచములో కేవలం తన దాసునిగా జీవితం కొనసాగిస్తూ , తన అనుగ్రహములను పొందు మార్గములను అనుచరించుటకే పుట్టించెను. తద్వారా మానవుడు ఈ ఆచరణాత్మక లోకం నుండి ఫలితములు అందించబడు లోకమునకు వెళ్లినప్పుడు తన జీవిత లక్ష్యంలో ఉత్తీర్ణుడై దైవానుగ్రహపు శాశ్వతమైన స్వర్గపు తోటలో ప్రవేశించును. ఈ వైభవోపేతమైన సాధన కోసం అల్లాహ్ తాలా మానవునికి కల్పించిన సువర్ణవకాశాలలో ఒక అవకాశం దైవ మార్గములో ఖర్చు చేయడం. అనగా అల్లాహ్ ప్రీతిని పొందుటకై స్వచ్ఛమైన మనస్సుతో ఖర్చు చేయడం. ఈ వ్యాసంలో ఈ అంశానికి చెందిన కొన్ని విషయాలను నేను మీ ముందు ప్రస్తావించెదను.

**పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు:**

విశ్వాసుల సన్మార్గం, మార్గదర్శకం కోసం అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్ రూపంలో ఒక సంపూర్ణ ధర్మ శాస్త్రమును అవతరింపజెసెను. ఆ ధర్మ శాస్త్రమునకు **హుదన్ ల్లిన్నాస్** అని, ప్రత్యేకించి **హుదన్ లిల్ ముత్తఖీన్** అని నామకరణము కూడ చేశాడు. అందులో మానవుడు తన జీవిత లక్ష్యమును సాధించుటకు కావలసిన అవసరాలకు చెందిన అంశాలన్నింటిని ఎంతో స్పష్టముగా వివరించాడు. ఆ అంశాలలో ఒక ప్రముఖమైన అంశంగా దైవ మార్గంలో తన సంపధను ఖర్చు చేయుటను చెప్పుకోవచ్చును. ఎంతో ప్రోద్భలముతో, ఎంతో విశ్లేషణలతో పవిత్ర ఖుర్ఆన్‌లో బోధించిన విధానమును చూసినచో దైవ మార్గంలో ఖర్చు అంశంకు ఎంత ప్రాముఖ్యత ఉన్నదో మనకు అర్థమవుతుంది. అంతేగాకుండా ఆ మార్గంను అనుసరించినపుడే మానవుని జీవిత లక్ష్యం నెరవేరుతుందనే విషయం కూడ అర్థమవుతంది.

పవిత్ర ఖుర్ఆన్ పారయణం ప్రారంభించాగానే బఖర అధ్యాయపు ప్రారంభపు ఈ సూక్తి మన శ్రద్ధను తనవైపు త్రిప్పుకొంటుంది. అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను:

**“జాలికల్ కితాబు లా రైబ ఫిహీ, హుదల్లిల్ ముత్తకీన్ ”**

**(బఖర:3)**

అనగా ఈ పవిత్ర ఖుర్ఆన్ ఒక సమగ్ర మరియు సంశయము లేని ఎంతో వైభవోపేతమైన వాగ్దాత గ్రంథము. మరియు ధర్మ నిష్టాపరులకు ఇది మార్గదర్శకము. ఇక్కడ తలెత్తు సందేహం ఏమిటనగా, విశ్వాసులనగా ఎవరు?. మానవుడు విశ్వాసిగా ఎలా మారగలడు?. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను.

**“ అల్లజీన యూమినూన బిల్ ఘైబి వ యుఖీ మూనస్వలాత వ మిమ్మ రజక్‌నాహుం యున్‌ఫికూన్ ”**

**(బఖర: 4)**

విశ్వాసులనగా, కంటికి కనబడని దానిని విశ్వసించి ప్రార్థనలు సల్పువారు, మేమిచ్చిన దానిలో నుండి ఖర్చు చేయువారు.

ఈ సూక్తిలో ధర్మనిష్టాపరులకు అనగా వాస్తవముగా సఫలీకృతులు అగువారికి చెందిన రెండు ప్రాథమిక గుర్తులను తెలియజేయడమైనది. ఈ గుర్తుల ద్వారనే వారిని త్వరగా గుర్తుపట్టగలము. చివరికి మానవుడు ఈ మార్గాలను అనుసరించే తన జీవిత లక్ష్యమును, దేవుని ప్రీతిని, సామిప్యంను పొందగలడు.

ఈ సూక్తిలో అల్లాహ్ తాలా ధర్మ నిష్టాపరతను అనుసరించు, ధర్మనిష్టాపరతను అనుసరించని వ్యక్తికి చెందిన చిహ్నాములను తెలుపడమైనది. ధర్మ నిష్టాపరుడు తన జీవితపు క్షణక్షణంను సమర్పించుకొను విధముగా తన జీవితమును జీవిస్తాడు. అంతేగాకా అతడు పొందినదంతయు కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహము కరుణల వలనే సాధించాననే అవగాహనను కూడ కల్గి ఉంటాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ నగ్న సత్యాన్ని ఎంతో అద్భుతముగా తెలియపర్చారు:

**అన్ని నీవు అనుగ్రహించినవే, ఇంటి నుండి నేనేమి తీసుకరాలేదు.**

ఆ అధికారిపై పూర్తి నమ్మకం కల్గిన తరువాతనే ఒక విశ్వాసుని జీవితము మంతయు ఈ విధముగా కొనసాగును. అనగా అతడు తన ప్రతి వస్తువును దైవానుగ్రహముగానే భావించి ఎంతో సంతోషంతో, నమ్మకంతో, స్వచ్ఛతతో, విశ్వాసంతో దేవుని మార్గంలో ఖర్చు చేయును, చేస్తూనే ఉండును. తన ధనము, ప్రాణము, గౌరవము, మానమును, తన దైవ శక్తి యుక్తులనుఅతని మార్గములో అర్పిస్తూనే ఉంటాడు. అతని మార్గంలో సర్వం సమర్పించిన తరువాత అతని అంతర్మధనం నుండి ఈ శబ్దం వినిపించును.

**ప్రాణమును అర్పించెను, అది కూడ అతను ఇచ్చినదే**
**వాస్తవమేమనగా దాని హక్కు నెరవేరలేదు.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయంను ఎంతో వివేక దృష్టితో ఈ విధముగా తెల్పిరి:

**దేవున్ని ఆ ప్రజలే ప్రేమిస్తారు,**
**ఎవరు తమ సర్వస్వమును అతనిపై అర్పించెదరో.**
**ఉంటారు రాత్రింభవళ్ళు ఆ భావనల చింతనలోనే,**
**ఆ అధ్వితీయుడు ఎప్పుడు ప్రీతిని చూపునని.**
**సమర్పించిరి అతనికి, ధనము, ప్రాణమును పదే పదే,**
**అయినా కూడ భయం వారి గుండెలలోనే ఉన్నది.**

ధార్మిక అవసరాల కోసం తమ ధనమును ఖర్చు చేయు అంశంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో విరివిగా ప్రస్తావించడం జరిగినది. అల్లాహ్ తలా ఈ విషయంలో పదే పదే ప్రోద్భల్యం చూపించాడు. సర్వజ్ఞుడైన మీ దైవం మీరు చేయు ధన త్యాగాలను వీక్షించును, గ్రహించును. అంతేగాకా అతడు వారి సత్కర్మలకు ఫలములను లెక్కగట్టి కాకుండా అసంఖ్యాకముగా, అతడు కోరిన వారికి అనంతముగా అనుగ్రహిస్తూనే ఉంటాడు.

అల్లాహ్ తాలా దైవ మార్గంలో ఖర్చు చేయు విషయమును దైవ మార్గములో పోరాడు అంశంతో సమానముగా పోల్చాడు. పైగా దీనిని ఒక వ్యాపార దృక్పథంగా వర్ణించాడు.

ఈ విషయాన్ని తెల్పుచూ అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెలుపెను:

“ఓ విశ్వాసులారా! మిమ్ములను ఒక బాధకరమైన శిక్ష నుండి ముక్తి నిచ్చు వ్యాపారమును గూర్చి మీకు నేను తెల్పుదునా?, మీరు అల్లాహ్‌ను, అతని ప్రవక్తను విశ్వసించుము, అల్లాహ్ మార్గము నందు తమ ఆస్తి పాస్తులను, తన ప్రాణములతో యుద్ధము చేయుము, మీరు గుర్తెరిగినచో ఇది మీకు చాలా ఉత్తమమైనది. అతడు మీ పాపాలను క్షమించును, తీరములలో పంట కాలువలు ప్రవహించు స్వర్గములలో సదా ఉండు, స్వర్గములోని పవిత్ర గృహములలో మిమ్ములను ప్రవేశింప జేయును. ఇది చాలా గొప్ప విజయము. మీరు చాలా ఇష్టపడు మరొక శుభవార్త కూడ అల్లాహ్ వైపు నుండి సహాయము సమీప విజయమున్నది. కనుక నీవు విశ్వాసులకు శుభవార్త నిమ్ము.”

**(సూరహ్ సఫ్ : 11-14)**

ఈ సూక్తులలో అల్లాహ్ తాలా దైవ మార్గములో ఖర్చు చేయుటలో గల శుభములను సంక్షిప్తముగా, సంపూర్ణముగా వివరించడం జరిగింది. ప్రపంచములో లభించే బహుమానములు, దేవుని సహాయ సహకారములను గూర్చి కూడ ఇందులో పేర్కొనడం జరిగింది. అంతేగాకా ప్రళయ కాలంలో భయంకరమైన శిక్షల నుండి ముక్తిని పొందు మార్గములను గూర్చి, పాపముల క్షమాపణలను గూర్చి , శాశ్వతమైన దేవుని స్వర్గపు తోటలలో ప్రవేశించు విధానాలను గూర్చిన శుభవార్తలను ఇవ్వడం జరిగింది. ఆర్థిక త్యాగాలతో దైవ మార్గములో పోరాడు వారికి అల్లాహ్ తాలా యొక్క ఈ అనుగ్రహములన్నియు లభించును. ఈ అనుగ్రహములతో వారి ఇహ, పర లోకముల సంచులు నిండుతాయి.

**(రాబోవు సంచికలో)**

# జుమా ప్రసంగము

మునిగిపోతున్న ఇస్లాం పడవను ఎవరైనా రక్షించగలరంటే వారు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారేనని దూరదృష్టిగలవారు నమ్మిరి. ఎందుకనగా వారప్పుడు బరాహీనే అహ్మదియ్య అను గ్రంథాన్ని రచించి ఇస్లాం వ్యతిరేకుల నోరు మూయించిరి.వారు ప్రకటన చేయనంతవరకు గొప్ప గొప్ప ధర్మపండితులు వారిని అభిమానించేవారు.కాని అల్లాహ్ తఆలా ఆజ్ఞానుసారముగా వారు ప్రకటన చేయగానే ఈ ధర్మపండితులే తమ స్వార్థము కొరకు వారికి వ్యతిరేకులుగా మారిరి.నేటి వరకు ఈ స్వార్థపరులైన ధర్మపండితులే వారిని వ్యతిరేకిస్తున్నారు.మరియు సామాన్య ముస్లిముల హృదయములలో కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ), వారి జమాత్ పట్ల ద్వేషము కలిగించుచున్నారు.

ఇస్లాం లో అనేక నూతనాచారములు ప్రవేశించాయి. నేడు ధర్మము అసలు స్థితిలో లేదు.ధార్మిక పండితులు, మతాధికారులు తమ వైపు నుండి చేర్పులు మార్పులు చేస్తున్నారు.ఫలితముగా లేనటువంటి నూతనాచారములు ముస్లింలో ప్రవేశించినాయి.ముస్లింలు ధర్మము నుండి ఆచరణీయంగా దూరం అయినారు.ఇతర మతాలు ప్రత్యేకించి క్రైస్తవ పండితులు ప్రత్యేక పతకము, పన్నాగాలతో ఇస్లాం పై దాడి చేయుచున్నారు.

మన దేశ మతభ్రష్ట క్రైస్తవులు మన ప్రియతమ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స.అ) గారికి, మరియు వారి పవిత్ర సతీమణులకు వ్యతిరేకముగా బూతులతో ప్రచురించిన గ్రంథాలతో కొన్ని గదులు నిండిపోవును.వాటిని కలిపి ఒకేచోట వుంచినచో కొన్ని మైళ్ళ దూరం వచ్చును.(ఇమాదుద్దీన్ ఒక ముస్లిం వ్యక్తి అతడు తరువాత క్రైస్తవ మతాన్ని స్వీకరించి ఫాదరిగా మారాడు.) ఇమాదుద్దీన్ రచనలు ఎంత ప్రమాదకరమో క్రైస్తవులు కూడ అంగీకరిస్తారు.ఆ కాలములో లక్నో నుండి షంసుల్ అఖ్బార్ అను పత్రిక వెలువడేది,అందులో ఇమాదుద్దీన్ రచనల గూర్చి కొన్ని అభిప్రాయాలు వ్రాయబడినవి. ఇలాంటి రచనల వలన మళ్లీ గదర్ యుద్ధము సంభవించును. ఇలాంటి భయంకర పరిస్థితులున్నప్పటికి ఇస్లాం సురక్షితముగా వున్నదని ఎలా అంటున్నారు?.

ప్రవక్తుత్వ నిదర్శనాల పై ఈ సంఘమును పరీక్షించి సత్యము ఎటువైపు ఉందో తెలుసుకొనుము. ఊహాజనీతమైన ప్రతిపాదనలతో ఏమి అవదు. నేను నా సత్యమును ఉహాజనీతమైన మాటలతో ఋజువు చేయను. నేను నా వాగ్దానమును ప్రవక్తుత్వస్థాయిలో ప్రవేశపెట్టుదును. అదే స్థాయిలో సత్యనిరూప పరీక్షకు సిద్ధముగా ఉన్నాను.ఎవరైతే సహృదయముతో నా మాటలను వింటారో వారు తప్పకుండ లబ్దిపొందుదురు, నమ్ముదురు. కాని ఎవరైతే తమ హృదయంలో కపటము వుంచుకుంటారో అట్టివారి పై నా మాటలు ఏలాంటి ప్రభావము చూపవు.

వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను కాదు ముహమ్మద్ (స.అ) గారిని వ్యతిరేకిస్తున్నారనే విషయం తెలుసుకోవాలి. నా సత్యమునకు సహకారముగా సూర్య, చంద్ర గ్రహణ చిహ్నములే కాకుండ వేల సంఖ్యలో ఆదారాలు సాక్షముగా ఉన్నవి.అందులో ఒక్కటైన పూర్తవకపోయిన భవిష్యవాణి పూర్తి కాలేదని భావించ వచ్చును. ఆశ్చర్యకరమైన విషయమేమనగా వీళ్ళు నన్ను వ్యతిరేకించుటలో సత్యవంతుల నాయకుని భవిష్యవాణిని అసత్యమని నిరూపణ చేయదలచినారు.ఇది మా యజమాని సత్యమునకు సంకేతము కావున మేము ఎంతో గర్వముగా ఈ భవిష్యవాణిని ప్రవేశ పెట్టుతాము.

అల్లాహ్ తాలా ప్రపంచాన్ని, పాకిస్తాన్‌ను మరియు ప్రతి ముస్లిం దేశాన్ని సంక్షోభం, అల్లర్ల నుండి రక్షించి అల్లాహ్ తాలా ముస్లింల పై ప్రత్యేక దయ చూపుగాక! ఎందుకంటే ముస్లింలకు వ్యతిరేక భయంకర ప్రణాళికలు రచించబడుతున్నాయి.ఒకవేళ వారు ఇప్పటికి అర్థం చేసుకోనట్లైతే ఆ తరవాత చాలా బాధ పడుతారు. అల్లాహ్ తాలా వారి పై దయచూపుగాక!

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 17 నవంబర్ 2017 (17 నభువ్వత్ 1396 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ ۔

హజ్రత్ మసీహ్ మవూద్ (అ) తమ ఉర్దూ పద్యములో ఇలా అన్నారు.

وقت تھا وقتِ مسیحا نہ کسی اور کا وقت میں نہ آتا تو کوئی اور ہی آیا ہوتا (درثمین اردو صفحہ 160)

అనగా మసీహ్ అవతరించవలసిన సమయమిది.నేను రాకపోయినచో మరొకరు అవతరించేవారు. ఆ కాలంలో సరియైనా భావముగల ముస్లింలు ఆందోళన చెందుచుండిరి.లక్షలాది మంది ముస్లింలు క్రైస్తవ మతములో చేరుచుండిరి. హజ్రత్ ముహమ్మద్ (స.అ) ఆదేశము మేరకు విశ్వాసము కృత్తికా నక్షత్రమునకు చేరియుండెను.ఆచరణ రూపంలో ముస్లింలలో ధర్మము లేదా ఇస్లాం వాస్తవికత మిగిలి లేకుండెను. ఆ సమయంలో ఇస్లాం పట్ల చింతన కలిగిన ఒక మసీహ్ వచ్చి మునుగుతున్న ఇస్లాం పడవను రక్షించాలని కొందరు నిరీక్షించుచుండిరి.వీరిలో ఒక మహాత్ముడు హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ లుధ్యానా గారు కూడ యుండిరి. వారు చాలా దూరము వరకు ఖ్యాతి గడించిరి. వారికి అనేక మంది శిష్యులు యుండిరి.వారి ఘనత పుణ్యము వలన జమ్మూ వచ్చి నా కొరకు ప్రార్థన చేయగలరని ఒకసారి జమ్మూ మహారాజు వారిని ఆహ్వానించిరి.ప్రార్థన చేయించుకోదలచినచో నా వద్దకు రావలెనని వారు అక్కడికి పోవుటకు నిరాకరించిరి.అనేక గొప్ప గొప్ప వ్యక్తులు వారి శిష్యులుగా యుండిరి. హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ గారు ఆరంభం నుండి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను అభిమానించేవారు. అప్పటి వరకు హజ్రత్ మసీహ్ మౌవూద్(అ) ప్రకటన చేయలేదు. ప్రకటన చేయక ముందే వారు మృతి చెందిరి. అప్పటి పరిస్థితులనుబట్టి వారు హజ్రత్ మసీహ్ మౌవూద్(అ)తో ఇట్లు వేడుకొనిరి.

అనగా మీరు మాపై దయతలచి అల్లాహ్ తాలా కొరకు మసీహ్‌గా అవతరించగలరు. నేను తెలిపినట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రకటన చేయకముందే వారు మృతి చెందిరి.వారే ఈ కాలపు ఇమామ్, మసీహ్ మౌవూద్ (అ) అని వారు విశ్వసించిరి.ఎప్పుడు ప్రకటించినా మీరు విశ్వసించగలరని వారు తమ సంతానమును, శిష్యులను ఆదేశించి యుండిరి.

**(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 11,పేజి 342-343, జుమా ప్రసంగము 23 మార్చి 1928)**

మునిగిపోతున్న ఇస్లాం పడవను ఎవరైనా రక్షించగలరంటే వారు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారేనని దూరదృష్టిగలవారు నమ్మిరి. ఎందుకనగా వారప్పుడు బరాహీనే అహ్మదియ్య అను గ్రంథాన్ని రచించి ఇస్లాం వ్యతిరేకుల నోరు మూయించిరి.వారు ప్రకటన చేయనంతవరకు గొప్ప గొప్ప ధర్మపండితులు వారిని అభిమానించేవారు.కాని అల్లాహ్ తఆలా ఆజ్ఞానుసారముగా వారు ప్రకటన చేయగానే ఈ ధర్మపండితులే తమ స్వార్థము కొరకు వారికి వ్యతిరేకులుగా మారిరి.నేటి వరకు ఈ స్వార్థపరులైన ధర్మపండితులే వారిని వ్యతిరేకిస్తున్నారు.మరియు సామాన్య ముస్లిముల హృదయములలో కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ), వారి జమాత్ పట్ల ద్వేషము కలిగించుచున్నారు.హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తమ అనేక

రచనలు, ఉపన్యాసములు, సమావేశములలో తమ ప్రకటన పట్ల సత్య నిదర్శనములను ప్రవేశ పెట్టిరి. ఈ కాలపు అవసరాలను బట్టి మసీహ్ మౌవూద్ (అ) అవతరణ, వారి సత్య నిరూపణ కొరకు వెలుడిన దైవ సహకారములను తెలిపిరి. కల్మషము లేని పవిత్ర హృదయములు గలవారు అర్థము చేసుకొనిరి. ద్వేషము, స్వార్థము, కపటము గల వారు అర్థము చేసుకోలేదు.

నేనిప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మాటలలో వారు తెలిపిన కొన్ని నిదర్శనములను ప్రవేశ పెట్టుతాను.

వారిట్లనిరి, ఇస్లాం లో అనేక నూతనాచారములు ప్రవేశించాయి. నేడు ధర్మము అసలు స్థితిలో లేదు. ధార్మిక పండితులు, మతాధికారులు తమ వైపు నుండి చేర్పులు మార్పులు చేస్తున్నారు. ఫలితముగా లేనటువంటి నూతనాచారములు ముస్లింలో ప్రవేశించినాయి. ముస్లింలు ధర్మము నుండి ఆచరణీయంగా దూరం అయినారు. ఇతర మతాలు ప్రత్యేకించి క్రైస్తవ పండితులు ప్రత్యేక పతకము, పన్నాగాలతో ఇస్లాం పై దాడి చేయుచున్నారు. తమరు ఇంకను ఈ విధముగా తెలిపెను. ఈ పరిస్థితులను గురించి మరియు ఇస్లాం వైభవము కొరకు ఒక వ్యక్తి ని పంపించుటను గురించి అల్లాహ్ తాలా మరియు దైవ ప్రవక్త భవిష్యవాణి చేసియున్నారు. ఈ విషయమును వివరిస్తూ తమరు ఇంకను ఇట్లు తెలిపెను.

సరే మా ప్రకటనను వీడండి! ప్రక్కకు పెట్టండి, నన్ను నిరాకరించినచో మీరు ఇస్లాం ను కోల్పోవలసి వచ్చునని గమనించండి. పవిత్ర ఖురాన్ వాగ్దానముల మేరకు అల్లాహ్ తాలా తన ధర్మమును రక్షించెనని నేను నిజముగా చెప్పుచున్నాను. దైవ ప్రవక్త(స.అ) భవిష్యవాణి పూర్తి అయినది. ఎందుకనగా అవసరమున్న సమయంలో అల్లాహ్ తాలా తన వాగ్దానము మేరకు దైవ ప్రవక్త (స.అ) ఇచ్చిన శుభవార్త ప్రకారము ఈ సంస్థను అల్లాహ్ తాలా స్థాపించెను. కనుక అల్లాహ్ తాలా అతని ప్రవక్త నిజమే చెప్పెనని రుజువయ్యెను. అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త మాటలు సత్యమే. వీటిని నిరాకరించువాడు క్రూర మనస్వికుడు.

**(మల్ఫూజాత్ సంపుటి4, పేజి 6,7 ఎడిషన్ 1985)**

వారు 1903వ సం॥ లో ఇట్లనిరి, నేను ప్రకటన చేసి 22 సం॥ లు గడిచినవి. అల్లాహ్ తాలా సహకారములు నా వెంట గలవు. ఒకవేళ నేను అసత్యమైన వాడినైతే అల్లాహ్ తాలా సహకారములు నా వెంట ఎందుకున్నాయి? తమరు ఇంకను ఇట్లనిరి, ఈ కాలములో మసీహ్ రావలెనని అందరూ నమ్ముచున్నారు. నేను కానిచో మరొకరిని చూపగలరు. కాని ముస్లిం సంస్కరణ కొరకు ఎవరో ఒక సంస్కర్త రావలెను. ఎందుకనగా నేడు పీడనము చివరి దశకు చేరినది. ముస్లింలలో కూడ పీడనము తారా స్థాయికి చేరినది. నన్ను అసత్యుడని చెప్పదలచినచో ఇందుకు రెండే మార్గములు గలవు సంస్కరణకు వచ్చిన మరో సంస్కర్తను చూపగలరు లేదా అల్లాహ్ తాలా వాగ్దానములను నిరాకరించగలరు. ఇలా క్షీణించిన కాలములో ఒక సంస్కర్త వచ్చుననే వాగ్దానములన్ని అసత్యమేనని ప్రకటించగలరు. తమరు మరల ఇట్లనిరి, ధర్మమును రక్షించవలసిన అవసరము ఎలాగైనా గలదు. రక్షించవలసిన అవసరము లేదని చెప్పేవారు తీవ్ర తప్పదము చేయుచున్నారు. (తమరు ఇట్లు ఉదాహరణ ఇస్తున్నారు) చూడండి! తోటను నాటువాడు, ఇంటిని నిర్మించుకున్న వాడు దాని రక్షణ కొరకు మరియు శత్రువుల బారి నుండి కాపాడుట కొరకు పటిష్ట చర్యలు తీసుకొను బాధ్యత అతని పై లేదా? తోటల చుట్టూ ఎలాంటి రక్షణ ఏర్పాట్లు చేయబడుతాయి. గృహముల కొరకు కూడ వివిధ రక్షణ చర్యలు చేపడుతారు. పిడుగుల బారి నుండి ఇల్లును రక్షించుటకు చుట్టూ తీగలు అల్లుతాడు. ఈ చర్యలన్ని మానవునిలో గల రక్షణ చర్య గుణాలను వ్యక్తపరుస్తాయి. అలాంటప్పుడు మరి అల్లాహ్ తాలా తన ధర్మ రక్షణ కొరకు ఎలాంటి ఏర్పాట్లు చేయడా? తప్పకుండా రక్షణ చర్యలు చేపడుతాడు, ప్రతి విపత్తు కాలంలో అతడు తన ధర్మాన్ని రక్షించుకున్నాడు. ఇప్పుడు కూడ అవసరమున్నచో, అతడు అందుకే నన్ను పంపినాడు. ఇప్పుడున్న పరిస్థితులు అనుకూలముగా లేనట్లైతే మీరు వ్యతిరేకించవచ్చును. తమరు ఇట్లనిరి, ఈ కాలంలో కొన్ని కోట్ల గ్రంథాలు ఇస్లాం కు వ్యతిరేకముగా ప్రచురించ బడినాయి. వార్తా పత్రికల లెక్కే లేదు. ప్రతి దినము, వారానికోసారి, నెలకోసారి ఫాదరీల తరపు నుండి ప్రచురించబడుతాయి. మన దేశ మతభ్రష్ట క్రైస్తవులు మన ప్రియతమ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స.అ) గారికి, మరియు వారి పవిత్ర సతీమణులకు వ్యతిరేకముగా బూతులతో ప్రచురించిన గ్రంథాలతో కొన్ని గదులు నిండిపోవును. వాటిని కలిపి ఒకేచోట వుంచినచో కొన్ని మైళ్ళ దూరం వచ్చును. (ఇమాదుద్దీన్ ఒక ముస్లిం వ్యక్తి అతడు తరువాత క్రైస్తవ మతాన్ని స్వీకరించి ఫాదరిగా మారాడు.) ఇమాదుద్దీన్ రచనలు ఎంత ప్రమాదకరమో క్రైస్తవులు కూడ అంగీకరిస్తారు. ఆ కాలములో లక్నో నుండి షంసుల్ అఖ్బార్ అను పత్రిక వెలువడేది, అందులో ఇమాదుద్దీన్ రచనల గూర్చి కొన్ని అభిప్రాయాలు వ్రాయబడినవి. ఇలాంటి రచనల వలన మళ్లీ గదర్ యుద్ధము సంభవించును. ఇలాంటి భయంకర పరిస్థితులున్నప్పటికి ఇస్లాం సురక్షితముగా వున్నదని ఎలా అంటున్నారు? ఇలాంటి మాటలు ఇస్లాం తో సంబంధం లేని వారు ఇస్లాం పట్ల అభిమానం లేనివారు లేదా చీకటి గదుల్లో నివసిస్తు బయటి ప్రపంచం తెలియనివారై వుండాలి. అలాంటి వారితో ఒరిగేదేమి లేదు. కాని సత్యపు కాంతి, ఇస్లాంతో ప్రేమానురాగము, సంబంధము కలిగి కాలిగి కాలపు పరిస్థితులు తెలిసినవారు నేడు ఒక గొప్ప సంస్కర్త అవతరించవలసిన అవసరమున్నదని నమ్ముతారు.

**(మల్ఫూజాత్ సంపుటి 4,పేజి 7,8,ఎడిషన్ 1985)**

సంస్కర్తల రాక గూర్చి కొన్ని నిదర్శనాలు ప్రవేశ పెడుతు సూరహ్ నూర్ లో గల ఖిలాఫత్ వాగ్దాన సూక్తిని గొప్ప నిదర్శనముగా ప్రవేశ పెట్టారు. ఇందులో అల్లాహ్ తాలా ఇలా ఉపదేశించారు.

ఈ సూక్తి అనుసారముగా ఆన్ హజ్రత్ సల్లం తరువాత వచ్చు ఉత్తరాధికారులు పూర్వము వచ్చిన ఖలీఫాల వలే నుందురు. అదేవిధముగా పవిత్ర ఖురాన్ గ్రంథములో ఆన్ హజ్రత్ సల్లం వారిని మూసా ప్రవక్తతో పోల్చడం జరిగింది.

మరల ఇట్లనిరి తమరు ఇస్తన్నా అనుసారముగా మూసా ప్రవక్తను పోలి యుండును. ఈ సూక్తిలో కమా అను పదము వాడబడింది సూరా ఇస్తఖ్లాఫ్ లో కూడ కమా అనే పదము వాడబడింది. దీనితో బహిర్గతమగునదేమనగా మూసా గారి వ్యవస్థ మరియు ముహమ్మద్ వారి వ్యవస్థలో దగ్గరి పోలిక గలదు. మూసా ఉత్తరాధికార వ్యవస్థ హజ్రత్ ఈసా తో అంతమైనది, వారు మూసా తరువాత పదనాలుగు వందల సం॥రాలు గడిచాక వచ్చారు. అదేవిధముగా నేడు కూడ ముహమ్మద్ (స.అ) వ్యవస్థలో పదనాలుగు వందల సం॥ రాల తరువాత ఒక ఖలీఫా తప్పక అవతరించాలి. ఇతర ఏ నిదర్శనాలు లేకున్నను ఈ పోలిక ప్రకారముగా ఈ కాలములో ముహమ్మద్ సల్లం వారి వ్యవస్థలో తప్పక ఒక ఖలీఫా అవతరించాలి. లేకుంటే ఈ పోలిక నిరుపయోగ మగును. హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఏ షరియత్ గ్రంథము తేకుండా తౌరాత్ సేవకై అవతరించబడినారో అదేవిధముగా ముహమ్మదీ వ్యవస్థ మసీహ్ ఏ గ్రంథము తేలేదు. పవిత్ర ఖురాన్ సేవకై, దాని ప్రచార నిమిత్తము అవతరించబడినాడు. ప్రచారము, మార్గదర్శనము పరిపూర్ణత గూర్చి తమరు ఇలా ఉపదేశించారు. ఆన్ హజ్రత్ సల్లం గారి ద్వారా ధర్మము సంపూర్ణ స్థాయికి చేరుకుంది. ఇది రెండు రకాలు ఒకటి సంపూర్ణ మార్గదర్శనము, రెండవది సంపూర్ణ ప్రచారము. ముహమ్మద్ సల్లం గారి ద్వితీయ అవతరణలో మరల సంపూర్ణ మార్గదర్శనము, సంపూర్ణ ప్రచారము జరుగవలసి యుండెను. సూరా జుమాలో గల సూక్తులు కూడ ఇదే విషయాన్ని సూచిస్తాయి. సంపూర్ణ ప్రచారము జరుగుటకు నేడు వివిధ ప్రసార సాధనాలు గలవు. ముద్రణాలయాలు, తపాల కార్యాలయాలు, ఫోన్ సౌకర్యాలు, రైలు, విమానాల తయారి, వార్తా పత్రికల ప్రచురణ ఇవన్ని కలిసి ప్రపంచాన్ని ఒక పట్టణంగా మార్చాయి. ఈ అభివృద్ధి అంతయు ఆన్ హజ్రత్ సల్లం గారి అభివృద్ధే, దీనితో వారి ధర్మ ప్రచారం సంపూర్ణ స్థాయికి చేరుతుంది.

అదేవిధముగా మసీహ్ మూసా మరియు మసీహ్ ముహమ్మదీ పోలికను వివరిస్తూ ఇలా ఉపదేశించారు. “ ఇది మసీహ్ చెప్పినట్లుగా తౌరాత్ పూర్తి చేయుటకు వచ్చాను. రుజుమార్గ ప్రచురణ పరిపూర్ణత కూడ నా పనిలో ఒక భాగమే...” “అంతేగాకుండా ఈసా అలైహిస్సలాం కాలంలో సంభవించిన విపత్తులు ఇప్పుడు కూడ సంభవిస్తున్నాయి. అంతర్గతముగా యూదుల ప్రవర్తన

చాలా దిగజారిపోయింది. తౌరాత్ ఆజ్ఞలను వీడి దానికి బదులు తాలుమూత్ మరియు మహాత్ముల ప్రవచనాలను పఠిస్తుండేవారు. ఇప్పుడు ముస్లింలలో కూడ ఇదే పరిస్థితి నెలకొంది. దైవ గ్రంథాన్ని వదిలినారు, దీనికి బదులుగా పూర్వ కథలను అనుసరిస్తున్నారు."

తమరు మరల ఇట్లు ఉపదేశించారు, ఈ పోలికను సంపూర్ణము చేయు మరో రహస్యము గలదు. అదేమనగా హజ్రత్ మసీహ్ నీతి బోధనలు చేసెవారు. మరియు మూసా ధర్మయుద్ధాలు నివారించుటకు వచ్చారు. వారు ఖడ్గము పట్టలేదు. మసీహ్ మౌవూద్ (అ) కూడ నీతి బోధనలు చేయును, మరియు ఇస్లాం ఖడ్గముతో వ్యాపించిందనే నిందను దూరము చేయును. మసీహ్ మౌవూద్ కాలంలో ఈ ఆరోపణ పూర్తిగా తొలగించ బడును. అతడు ఇస్లాం ప్రేమ పూర్వకమైన సందేశంతో వ్యాపించిందని ప్రపంచానికి చాటి చెప్పును. అతడు ఇస్లాం సజీవ శుభములతో దాని సత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయును. నేడు ఈ అభివృద్ధి చెందిన కాలంలో ఇస్లాం కేవలం తన పవిత్ర బోధనలతో దాని శుభములు, ఫలములు లాభదాయకమైట్టె ఎల్లప్పుడు లాభదాయకముగానే పొందబడ్డాయి. ఎందుకనగా ఇది సజీవ ధర్మం. అందువల్లే రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారు రాబోవు మసీహ్ గూర్చి

వారు యుద్ధాలను నివారించును. ఈ నిదర్శనాలన్ని పరిశీలించి చెప్పండి, సంస్కర్త అవతరించు సమయమిది కాదా? ప్రతి శతాబ్దములో సంస్కర్త అవతరణ తథ్యమైనచో ఈ శతాబ్దములో కూడ సంస్కర్త తప్పక అవతరించును. రసూలుల్లాహ్ (స.అ) పోలిక మూసా అలైహిస్సలాం తో గలదు. అలాంటప్పుడు ఈ శతాబ్ద సంస్కర్త మసీహ్ అయి వుండాలి. ఎందుకనగా మూసా తరువాత పదనాలుగు శతాబ్దములకు మసీహ్ అవతరించారు. ఇప్పుడు పదనాలుగవ శతాబ్దము కొనసాగుతుంది.

**(మల్ఫూజాత్ సంపుటి 4, పేజి9-12 ఎడిషన్ 1985)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి, మీరు నన్ను నిరాకరించినచో, నన్ను అబద్ధీకరించినచో వాస్తవానికి మీరు అల్లాహ్ తాలా అతని ప్రవక్తను నిరాకరించువారగుదురు. వారిట్లనిరి, నన్ను నిరాకరించుట అల్లాహ్, అతని ప్రవక్త (స.అ) ను నిరాకరించినట్లగును. ఎందుకనగా అంతర బాహ్య పీడనము తీవ్ర స్థాయికి చేరినట్లు వారు చూచుచున్నారు. అయినను అల్లాహ్ తాలా వాగ్దానము ప్రకారముగా ఎలాంటి ఏర్పాట్లు చేయలేదా. మూసా అలైహిస్సలాం పక్షము వలె ముహమ్మదీయ పక్షములో కూడ అల్లాహ్ ఉత్తరాధికారులను పంపునను అల్లాహ్ తాలా వాగ్దానమును వారు నమ్ముతారు. అల్లాహ్ ఈ వాగ్దానము పూర్తి చేయలేదా? మ ఆజల్లాహ్. ఇప్పుడు సమాజములో ఒక ఖలీఫా లేదు ఇంత వరకే కాక పవిత్ర ఖురాన్ లో అల్లాహ్ తాలా ముహమ్మద్ సల్లం ను మూసా తో పోల్చిన విషయమును కూడ నిరాకరించవలసి వచ్చును. ఎందుకనగా ఈ విషయములో పోలిక పూర్తి అగుటకు 14వ శతాబ్దములో ఈ సమాజములో మసీహ్ జన్మించ వలసి యుండెను. ఎందుకనగా మూసా పరంపరలో కూడ 14వ శతాబ్దములో ఒక మసీహ్ అవతరించి యుండెను. ఇదే విధముగా పవిత్ర ఖురాన్ లోని సూక్తిని కూడ నిరాకరించవలసి వచ్చును. ఇందులో అవతరించే ఒక శిష్యుని వార్త గలదు. ఇదే విధముగా పవిత్ర ఖురాన్ లోని అనేక సూక్తులను నిరాకరించవలసి వచ్చును. "కనుక నన్ను నిరాకరించుట ఒక సులభమైన విషయమా అని గమనించగలరు. నేను స్వయముగా ఈ విషయమును చెప్పడం లేదు. నన్ను విడిచిన, నన్ను నిరాకరించిన వ్యక్తి పవిత్ర ఖురాన్ ను నోటితో కాకపోయినా ఆచరణ రూపంలో అతను మొత్తం పవిత్ర ఖురాన్‌ను అబద్ధీకరించెను. దేవున్ని విడిచెనని నేను అల్లాహ్ తాలా ప్రమాణము చేసి చెప్పుచున్నాను."

మరల వారిట్లనిరి, నన్ను నిరాకరించుట నా నిరాకరణ కాదు. రసూలుల్లాహ్ (స.అ) నిరాకరణ అగును. నన్ను నిరాకరించుటకు సాహసించే ముందు తమ హృదయములో ఆలోచించి ఎవరిని నిరాకరించుచున్నారో ఆలోచించి నిర్ణయించుకోవలెను.

ఈ విషయమును ఇంకా వివరించుచు వారిట్లనిరి, తమను నిరాకరించినచో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను నిరాకరించినట్లు ఎట్లగునో తెలుపుచు వారిట్లనిరి. ప్రతి శతాబ్దములో ఒక సంస్కర్త అవతరించునను వాగ్దానము మాజల్లాహ్ అసత్యమగును. **ఇమాముకుమ్ మిన్‌కుం** వారు తెలిపినది కూడ మాజల్లాహ్ తప్పుగా తేలెను. శిలువ పీడనము సమయమున ఒక మసీహ్ మహ్దీ అవతరించు శుభవార్త వారిచ్చినది కూడ మాజల్లాహ్ తప్పుగా తేలును. ఎందుకనగా పీడనము ఏర్పడినది కాని అవతరించే ఇమామ్ ఇంకా రాలేదు. ఈ విషయములను ఒకరు అంగీకరించినచో అతడు ఆచరణ రూపంలో అసత్యుడిగా నిర్ణయించబడును. కనుక నేను ఎంతో స్పష్టముగా తెలుపుచున్నాను. నన్ను నిరాకరించుట సులభము కాదు. నన్ను అవిశ్వాసి అని నిర్ణయించే ముందు తాను అవిశ్వాసిగా మారవలెను. నన్ను అధర్ముడు, దుర్మార్గుడు అనుటలో సమయము పట్టును కాని తాను తక్షణమే దుర్మార్గుడు, అవమానితుడగును. ఖురాన్, హదీసును నేను విడిచానని తెలిపే ముందు తాను ఖురాన్, హదీసును వీడవలసి వచ్చును. నేను ఖురాన్, హదీసును బలపరుచుచున్నాను. నేను దుర్మార్గుడను కాను. నేను మహ్దీని, అందరికంటే ముందుగా విశ్వసించినవారిలోని వాడను. అల్లాహ్ తాలా నాకు తెలిపినాడని నేను తెలుపుచున్నది సత్యము. అల్లాహ్ ను నమ్మేవానికి మరియు అల్లాహ్ ప్రవక్తను నమ్మేవానికి ఈ నిదర్శనము సరిపోవును. నా నోట విని మౌనము వహించ వలెను. కాని ధైర్యముతో అగౌరవపరచిన వ్యక్తికి ఏ చికిత్స గలదు. అల్లాహ్ స్వయముగా అతనికి నచ్చచెప్పును.

**(మల్ఫూజాత్ సంపుటి 4, పేజి14,16 ఎడిషన్ 1985)**

మసీహ్ మౌవూద్ గురించి పలు సంకేతములను ప్రస్తావించుచు వారిట్లనిరి, వాస్తవానికి ఈ రైలు శాఖ మసీహ్ మౌవూద్ (అ) కొరకు ఒక సంకేతము. దీని గురించి పవిత్ర ఖురాన్ లో కూడ సంజ్ఞ గలదు. **వఇజల్ ఇషారు ఉత్తిలత్** అనగా పది మాసముల గర్భము గల ఒంటెలు కాపల కాయక వదిలి వేయబడును. ధర్మబద్ధత నిష్కాపరతతో యుండును. వీరు గమనించినచో **ల యత్‌రుకన్నల్ ఖలాన** లో కూడ రైలు వైపే సంజ్ఞ గలదు. రైలు గూర్చి ఇందులో సంజ్ఞ లేనిచో మరే విషయము వలన ఒంటెలను వీడినారో చెప్పగలరు. మసీహ్ కాలములో రవాణా సౌకర్యములు ఏర్పడునని గత గ్రంధములలో కూడ సంజ్ఞ గలదు. ఎన్ని సంకేతములు పూర్తి అయినవనగా వీరు పోటి నుండి తప్పుకుంటున్నారు. మహ్దీ సంకేతముల కొరకు నిర్ణయించబడిన విధముగా రమజాన్‌లో సూర్య, చంద్ర గ్రహణములు సంభవించలేదా? ఆది నుండి ఇప్పటి వరకు ఇటువంటి వాహనము వెలువడలేదు. మసీహ్ మౌవూద్ జన్మించినారని సంకేతములు సూచించుచున్నాయి. మమ్ములను వీరు విశ్వసించనిచో ఎవరి హక్కులో ఈ సంకేతములు పూర్తి అయినవో తెలుపగలరు.

**(మల్ఫూజాత్ సంపుటి4, పేజి 54,55 ఎడిషన్ 1985)**

ఒకవేళ నా సత్యమును పరీక్షించదలచినచో ప్రవక్తల పరంపరను పరీక్షించుట కొరకు ఏ ఆధారాలు ఉన్నాయో వాటి ప్రకారము పరీక్షించుము. సదుద్దేశముతో నిదర్శనములను చూచి అర్థము చేసుకోగలరు. మొండితనము ప్రదర్శించదలచినచో ఏమియును కనిపించదు. మరిము పవిత్ర ఖురాన్ కూడ మార్గ దర్శనము చేయలేదు. ఇంకను ఇలా తెలిపెను,


ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN® TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

ప్రవక్తృత్వ నిదర్శనాల పై ఈ సంఘమును పరీక్షించి సత్యము ఎటువైపు ఉందో తెలుసుకొనుము. ఊహాజనీతమైన ప్రతిపాదనలతో ఏమి అవదు. నేను నా సత్యమును ఉహాజనీతమైన మాటలతో ఋజువు చేయను. నేను నా వాగ్దానమును ప్రవక్తృత్వస్థాయిలో ప్రవేశపెట్టుదును. అదే స్థాయిలో సత్యనిరూపణ పరీక్షకు సిద్దముగా ఉన్నాను. ఎవరైతే సహృదయముతో నా మాటలను వింటారో వారు తప్పకుండ లబ్ధిపొందుదురు, నమ్ముదురు. కాని ఎవరైతే తమ హృదయంలో కపటము వుంచుకుంటారో అట్టివారి పై నా మాటలు ఏలాంటి ప్రభావము చూపవు. వారి ఉదాహరణ ఆ వ్యక్తి లాంటిది, ఎవరికైతే ఒక వస్తువు చూసినచో రెండుగా కనిపించును. అతనికి ఎన్ని ఆదారాలతో నిరూపించుటకు ప్రయత్నించినను ఫలితం ఉండదు. ఒక సంఘటనను తమరు తెలిపెను. ఒక్కటి రెండుగా కనిపించే ఒక వ్యక్తి ఒకరి వద్ద సేవకునిగా పనిచేసేవాడు, యజమాని అతనిని లోపలికి వెళ్ళి అద్దమును తీసుకు రమ్మని ఆజ్ఞాపించెను. అతను లోపలికి వెళ్ళి వచ్చి అక్కడ ఒక అద్దము కాదు రెండు వున్నాయని అందులో ఏది తీసుక రావాలని అడిగెను. యజమాని తనకి రెండు కాదు ఒక్కటే వున్నదని తెలిపెను. ఆ వ్యక్తి నేను అసత్యుడనా అని అనెను. యజమాని అతనిని ఒక అద్దమును పగులగొట్టమని ఆదేశించెను. అద్దమును పగుల గొట్టిన తరువాత అతనకి అద్దము ఒక్కటేనని తెలిసి తప్పు తనదేనని తెలుసుకొనెను. తమరిట్లనిరి, ఒకటి రెండుగా కనిపించు వారికి నేను ఏమని సమాదానపరుచను. వీరు మాటి మాటికి హదీసులను తెలుపుతారు. స్వయంగా వీరే ఆ హదీసులపై అపోహా కల్గి యున్నారు. ఇలాగైతే రాబోవు కాలంలో జనం వారిని చూసి నవ్వుతారు. సత్యాన్వేషులైన ప్రతి ఒక్కరూ మా ప్రకటన గురించి సాక్ష్యము అడగవచ్చును. ఇందుకు ప్రవక్తలు తెలిపినదే మేము తెలిపెదము. అనగా ఖురాన్, హదీస్, వివేక నిదర్శనములు అనగా ప్రస్తుత అవసరములు, అల్లాహ్ తాలా నా హస్తమున బహిర్గతపరచిన సంకేతములు. ఇంకను ఇలా తెలిపెను, నేను ఒక పటమును ఏర్పరచినాను అందులో దాదాపు నూటయాభై చిహ్నాములు కలవు. వాటికి ఒకటి నుండి కోట్ల మంది సాక్ష్యము. ఇంకను ఇట్లు తెలిపెను, అనవసరమైన మాటలను తెలుపుట నీతిమంతుని కార్యము కాదు. తమరు ఇలా తెలిపెను, అందుచేతనే హజ్రత్ ముహమ్మద్ (స.అ) అవతరించువారు **హకం** నిర్ణేతగా వచ్చునని, వారి తీర్పును స్వీకరించమని తెలిపెను. హృదయంలో చెడు ఆలోచన గలవారు విశ్వసించరు, అనవసర కారణాలతో వ్యతిరేకిస్తుంటారు. అట్టివారు అల్లాహ్ తాలా తన వాగ్దానము ప్రకారము శీఘ్రముగా నా సత్యమును బహిర్గతపరచునని గుర్తుంచుకోవలెను. ఇంకనూ ఇలా తెలిపెను, ఒకవేళ నేను అపరాదము చేసినచో నన్ను వెంటనే నాశనము చేయునని నేను నమ్ముదును. కాని నా సర్వ వ్యాపారము తనదే. నేను తన వైపు నుండే వచ్చి యున్నాను. నా నిరాకరణ వారిని కూడ నిరాకరించటమే. అందుచేతనే అల్లాహ్ తాలా స్వయముగా నా సత్యమును బహిర్గతపరచును.

**(మల్ఫూజాత్ సంపుటి4, పేజి 34,35 ఎడిషన్ 1985)**

మౌల్వీల మొండితనము వారి పరిస్థితి చూచినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సమయంలో కూడ వుండెను. వారు ఆదారాలతో మాట్లాడడానికి గాని, అర్థం చేసుకోవడానికి గాని సిద్దంగా లేరు. అదే పరిస్థతి నేటికి కొనసాగుతుంది.

ఈ చిహ్నాముల గూర్చి ఇంకను విశ్లేషిస్తు తమరు ఇలా తెలిపెను, ప్రథమముగా హజ్రత్ ముహమ్మద్ (స.అ)ను పవిత్ర ఖురాన్, తౌరాత్ భవిష్యవాణి ప్రకారము మూసాను పోలి వుందునని అంగీకరించడం జరిగింది. ఈ పోలిక అనుసారము ముందు తెలిపిన విధముగా మూసా ఉత్తరాధికత్వ పరంపర ప్రారంభమైనది. హజ్రత్ ముహమ్మద్ (స.అ) గారి తరువాత కూడ ఖిలాఫత్ పరంపర ప్రారంభం అయినది. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి, ఉత్తరాధికార పరంపరను స్థాపింతునని ఖిలాఫత్ సూక్తిలో అల్లాహ్ తాలా స్పష్టముగా వాగ్దానము చేసెను. ఈ సంస్థను మొదటి ఖిలాఫత్ పరంపర తో పోల్చెను. అతడిట్లనెను. ఈ వాగ్దానము నెరవేర్చుటకు, ఈ పోలిక పరంగా మూసా పరంపరలో గొప్ప ఖలీఫా మసీహ్ పంపినట్లే ముహమ్మదీయ పరంపరలో కూడ చివరలో ఒక మసీహ్ రావలసి యుండెను. 3వ విషయమేమనగా **ఇమాముకుం మిన్కుం** అనగా మీ ఇమామ్ మీలో నుండే అవతరించునని రసూలుల్లాహ్ (స.అ) తెలిపిరి. 4వ విషయమేమనగా ప్రతి శతాబ్దము చివరలో ఒక సంస్కర్త పంపబడునని వారు తెలిపిరి. కనుక ఈ శతాబ్ది సంస్కర్త వచ్చి సంస్కరణ చేయవలసి యుండెను. తద్వార ప్రస్తుత పీడనములు సంస్కరించబడును. ఇప్పుడు అన్నిటికంటే పెద్ద పీడనము, మోసము క్రైస్తవ పీడనమే. కనుక ఈ శతాబ్దమునకు గల సంస్కర్త శిలువను విరిచేవాడిగా యుండవలెను. అతని ద్వితీయ నామమే మసీహ్ మౌవూద్ (అ). 5వ వషయమేమనగా మూసా పరంపరతో పోలిక కొరకు ముహమ్మదీయ పరంపరలో కూడ ఒక గొప్ప ఖలీఫా 14వ శతాబ్దములో రావలసియుండెను. ఎందుకనగా మూసా తరువాత 14వ శతాబ్దములో మసీహ్ అలైహిస్సలాం అవతరించిరి. 6వ విషయమేమనగా మసీహ్ మౌవూద్ కొరకు నిర్ణయించబడిన సంకేతములలో చాలా వరకు పూర్తి అయినవి. ఉదా॥ సూర్య, చంద్ర గ్రహణము రమజాన్ లో రెండు సార్లు అగుట. హజ్ నుండి నివారించబడుట, జుస్సినీన్ నక్షత్రము వెలువడుట, మహమ్మారి ప్రబలుట, రైలు ప్రారంభమగుట, ఒంటెలు నిరుపయోగంగా మారుట. 7వ వషయమేమనగా అవతరించే ఆ వ్యక్తి ఈ సమాజములో నుండే అవతరించునని ఫాతిహా అధ్యాయములోని దుఆతో కూడ ఇదే రుజువైనది. అవతరించే వ్యక్తి ఈ సమాజము నుండే అవతరించునని వందలాది నిదర్శనములు గలవు. అతని రాకకు ఇదే నిర్ణీత సమయము. అల్లాహ్ తాలా సువార్తవాణి ప్రకారము రావలసిన వ్యక్తిని నేనే. ప్రవక్తృత్వ విధానములో ఆది నుండి అల్లాహ్ తాలా విధించిన పద్దతి ప్రకారము ఆశించిన ప్రతి ఒక్కరు నాతో సాక్ష్యము పొందవచ్చును. ఏ చిహ్నాములైతే నన్ను బలపరుచుటకు బహిర్గతమైనాయో గమనించగలరు. నన్ను వ్యతిరేకించేవారి పరిస్థితి చూసి

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

నాకు ఆశ్చర్యం కలుగుతుంది.ఏ ఆధారాలను నేను నా చిహ్నములుగా తెలివినానో అవి పూర్తయినవి.అవి పూర్తయిన తీరును కూడ వారు వ్యతిరేకించడం జరుగుతుంది. ఉదా॥ మొదట చంద్రగ్రహణము చిహ్నమును కోరేవారే వారు.ఉదా॥ సూర్య చంద్రగ్రహణము భవిష్యవాణిని గురించి నేడు హదీసు సరైనది కాదు అని అనడం జరుగుతుంది.అల్లాహ్ సత్యము అని నిరూపణ చూసిన దానిని కేవలం వారు కాదు అని అనడం వల్లన అబద్ధం ఎలా అవుతుంది.

తమరు ఇంకను ఇలా తెలిపెను.ఆశ్చర్యకరమైన విషయమేమనగా ఎంత వివరించినను వారికి ఆలోచన రావడం లేదు. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను కాదు ముహమ్మద్ (స.అ) గారిని వ్యతిరేకిస్తున్నారనే విషయం తెలుసుకోవాలి. నా సత్యమునకు సహకారముగా సూర్య, చంద్ర గ్రహణ చిహ్నములే కాకుండ వేల సంఖ్యలో ఆదారాలు సాక్షముగా ఉన్నవి.అందులో ఒక్కటైన పూర్తవకపోయిన భవిష్యవాణి పూర్తి కాలేదని భావించ వచ్చును. ఆశ్చర్యకరమైన విషయమేమనగా వీళ్ళు నన్ను వ్యతిరేకించుటలో సత్యవంతుల నాయకుని భవిష్యవాణిని అసత్యమని నిరూపణ చేయదలచినారు.ఇది మా యజమాని సత్యమునకు సంకేతము కావున మేము ఎంతో గర్వముగా ఈ భవిష్యవాణిని ప్రవేశ పెట్టుతాము. తమరు మరిట్లనిరి,ఏ హదీసునైతే నీవు అపోహపు సిరతో వ్రాస్తు వస్తున్నారో ఆ సంఘటనలే సత్యమును నమ్ముటకు దోహదం చేస్తున్నాయి.బలహీన హదీసుల్లో ముహద్దిస్‌లు తాము దొంగలను పట్టుకున్నాము అని అంటారా? లేదు. జ్ఞాపకశక్తి సరిగా లేదు అంటారు.లేదా సత్‌పురుషుడని నమ్మలేము అని అంటారు.కాని మోహద్దిసులు ఒక సందేహాస్పద హదీసైనా దాని భవిష్యవాణి పూర్తి అయితే అది సరైందే. అని సిద్ధాంతాన్ని వారు అంగీకరించారు.అలాంటప్పుడు ఇది సరైన హదీసు కాదు అనే సాహసం ఎవరు చేయగలరు?కావున గుర్తుంచుకోండి! రాబోవు వారికై సుస్పష్ట సంకేతాలను తర్కానికి తీసుకుంటారు.అవి దాన్ని బలపరుస్తున్నాయా? ఎందుకంటే సాక్ష్యాలు, నిదర్శనాలు లేకుండా వివేకము అంగీకరించదు.అందు వివేక నిర్వచనాలు ఉంటాయి.మరియు అన్నిటి కంటే ముఖ్యంగా అల్లాహ్ సహాయం వారికి వుంటుంది.ఒకవేళ ఎవరికైనా సందేహం వుంటే వారు నాకు పోటికి వచ్చి ప్రవక్తుత్వ నిదర్శనాలపై నా సత్య సంకేతాన్ని నాతో తీసుకోండి.నేను అసత్యవంతున్నైతే పారిపోతాను కాని అలా జరుగదు.అల్లాహ్ తాలా 19సంవత్సరాల క్రితమే వారిది వ్రాస్తున్నప్పుడు వారి ప్రకటన పై19 సం॥ గడిచినాయి.అల్లాహ్ తాలా 19 సం॥ రాల క్రితం దైవవాణి గురించి ప్రస్తావించారు.నన్నుద్దేశించి " యన్సుర్‌కల్లాహు ఫీ మవాతిన" అనగా అల్లాహ్ ప్రతి మైదానంలో నాకు సహాయం చేస్తాడు.కావున ఏ విధంగానైతే ప్రవక్తలను, సందేశహరులను పరీక్షించినారో నన్ను కూడా పరీక్షించుము.ఈ విధంగా పరీక్షించినపుడు నన్ను సత్యవంతునిగా గుర్తిస్తారని నేను కచ్చితముగా తెల్పుతున్నాను. ఈ అంశాలను నేను సంక్షిప్తంగా తెల్పినాను.కావున వీటిని పరిశీలించండి.మరియు అల్లాహ్ తో దువా చేయండి.ఆయన సర్వశక్తిమంతుడు ఏదైనా మార్గం చూపుతాడు. ఆయన సహాయ, సహకారాలు సత్యవంతునికే లభిస్తాయి.

**(మల్ఫూజాత్ సంపుటి4, పేజి38-41)**

వారు (అ.స) సమావేశంలో మౌల్వీల గురించి ప్రస్తావిస్తూ ఒకరు ఇలా విన్నవించారు.హుజూర్ మౌల్వీలు ఇప్పుడు మసీహ్ మరణం నిరూపితయ్యే ప్రసంగాలు ఇవ్వడం లేదు. అన్నారు. వారు ఇలా సెలవిచ్చారు. ఇప్పుడు వారు పేరు కూడ ఎత్తరు.ఒకవేళ దాన్ని ఎవరైనా ప్రస్తావించినా మసీహ్, మహ్దీ ప్రస్తావనే వదిలేయండి అంటారు.

**(మల్ఫూజాత్ సంపుటి 4, పేజి 286 ఎడిషన్ 1985)**

ఈ మౌల్వీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను వ్యతిరేకిస్తున్నారు.కేవలం వ్యతిరేకించటమే గాక వారి వైపు, వారి జమాత్ వైపు తప్పుడు, అసత్య విశ్వాసాలను అంటగడుతున్నారు. మరియు సాధారణ ముస్లింల హృదయాల్లో జమాత్ కు వ్యతిరేకంగా ద్వేశాన్ని రగిలిస్తున్నారు.హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సత్యాన్ని తలుసుకునే విధానాన్ని వివరిస్తూ ఇట్లు తెల్పినారు. తమ పై సత్యం బహిర్గతం కావాలని అల్లాహ్ తో తమ నమాజుల్లో దుఆలు చేయండి.ఒకవేళ ఎవరైనా ఈర్ష్యా ద్వేశాలను పక్కనపెట్టి సత్య నిరూపణ కై అల్లాహ్ తాలా వైపు మొగ్గితే నలుబది రోజులు గడువక ముందే వారిపై సత్యం బహిర్గతమవుతుందని నేను కచ్చితంగా చెప్పగలను. కాని చాలా కొద్ది మంది మాత్రమే ఈ నిబంధన ప్రకారం అల్లాహ్ తాలా తో తీర్పును కోరుతున్నారు. ఇలా తమ అవివేకం, మొండితనం, ద్వేషం వల్ల దైవదాసున్ని తిరస్కరించి తమ విశ్వాసాన్ని నాశనం చేసుకుంటుంటారు. ఎందుకనగా దైవదాసుడు ప్రవక్తుత్వాన్ని తిరస్కరించవలసి వస్తుంది మరియు ప్రవక్తను తిరస్కరిస్తే దైవాన్ని తిరస్కరించినట్లే గనుక ఈ విధముగా విశ్వాసం నాశనం అవుతుంది.

**(మల్ఫూజాత్ సంపుటి4,పేజి 16 ఎడిషన్ 1985)**

అల్లాహ్ తాలా ముస్లింలకు వివేకాన్ని ప్రసాధించుగాక! వారు మౌల్వీల మాటలను నమ్మకుండ తమ జ్ఞానాన్ని ఉపయోగిస్తు ముఖ్యంగా అల్లాహ్ తో సహాయం కోరుకోవాలి. అల్లాహ్ తాలా వీరి హృదయాలను తెరిచి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను విశ్వసించి ముస్లింలు తమ దీన,విచిత్ర పరిస్థితి నుంచి విముక్తులుగా చేయుగాక! వారికి ఏ మార్గము కనిపించుట లేదు, పాకిస్తాన్ లోను కొత్త కొత్త సంఘాలు రూపుదిద్దుకుంటున్నాయి.ఇప్పుడు **లబ్బైక్ యా రసూలల్లాహ్** సంఘము ఏర్పడింది. వారు ర్యాలి నిర్వహించి లాహోర్ ను దిగ్భంధించారు, ఇస్లామాబాద్ ను చుట్టుముట్టారు మరో సంఘం కూడ ఇదే విధముగా ఇస్లామాబాద్‌ను దిగ్భంధించింది. వారిని ఏ ప్రభుత్వము, సైన్యము, ఏ చట్టము నిలువరించ లేకపోయింది. వాస్తవానికి అహ్మదియ్యులే **లబ్బైక్ యా రసూలల్లాహ్** అంటూ ప్రవక్త (స) వాక్కు " నా మసీహ్, మహ్దీ వచ్చినపుడు ఆయన్ను విశ్వసించి వారికి నా సలాం చేరవేయండి. " అనే మాటను విన్నారు మరియు విశ్వసించారు. ఇదే నిజమైన లబ్బైక్ విధానము. వారు సైతం దీనిని అర్థం చేసుకోవాలి వ్యర్థపు నినాదాలను ప్రక్కన పెట్టి **లబ్బైక్ యా రసూలల్లాహ్** వాస్తవాన్ని గ్రహించేవారు కావాలి. అల్లాహ్ తాలా ప్రపంచాన్ని, పాకిస్తాన్‌ను మరియు ప్రతి ముస్లిం దేశాన్ని సంక్షోభం, అల్లర్ల నుండి రక్షించి అల్లాహ్ తాలా ముస్లింల పై ప్రత్యేక దయ చూపుగాక! ఎందుకంటే ముస్లింలకు వ్యతిరేక భయంకర ప్రణాళికలు రచించబడుతున్నాయి.ఒకవేళ వారు ఇప్పటికి అర్థం చేసుకోనట్లైతే ఆ తరవాత చాలా బాధ పడుతారు. అల్లాహ్ తాలా వారి పై దయచూపుగాక!






# జుమా ప్రసంగము

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: ఒకవేళ మానవుడు అసూయను వీడి, అన్ని రకాల మొండివైఖరీలను వదిలివేసి పవిత్రతో అల్లాహ్ తాలాను ప్రార్థించినచో, వ్యాకులతతో నమాజ్‌లు సల్పినచో నలుబది రోజులు పూర్తిగాక ముందే అల్లాహ్ తాలా అతనికి సత్యమును తెలియజేయును. అందుకు అతడు తప్పకుండ నిష్కపటుడు కావలెను, అన్ని రకాల అసూయలను వీడవలెను. అలా కానిచో ఎవరైతే హృదయంలో కపటమును, కోపమును ఉంచుకొని, లేదా సత్యాలోచనను కల్గించుకోకుండా ఉంటారో, వారు చివరికి అల్లాహ్ తాలా మాకు స్వప్నాల ద్వారా ఎలాంటి మార్గదర్శకం చేయలేదని, లేదా మీకు వ్యతిరేకముగా మాకు స్వప్నమును చూపినాడని తెల్పుచుంటారు.

సత్యస్వభావం కల్గినవారిని తప్పుడు పనులు చేయకుండ కాపాడుటకు అల్లాహ్ తాలా ఈ విధముగా మార్గదర్శనము చేయుచున్నాడు. అతడు తిరస్కరిస్తుండెను. అతడు హుజూర్ గారికి వ్యతిరేకతలో పుస్తకము వ్రాయాలని నిశ్చయించుకొనెను. కాని అతనిలో గల ఏదో ఒక సద్గుణమును అల్లాహ్ తాలా మెచ్చి, అతడు తలపెట్టు నట్టి చెడు కార్యమును ఇలా స్వప్నము ద్వారా అడ్డుకొనెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో ప్రారంభమైన ఈ పరంపర నేటికి కూడ కొనసాగుచున్నది. సత్యస్వభావికులకు అల్లాహ్ తాలా నేడు కూడ మార్గదర్శనము చేయుచున్నాడు. మార్గదర్శనము కోసం వారు అల్లాహ్ సన్నిధిలో మొకరిల్లినప్పుడు కొన్ని సార్లు వారికి తెలియకుండానే అల్లాహ్ తాలా వారికి మసీహ్ మౌవూద్ అవతరించాడు అని మార్గదర్శనము చేస్తుంటాడు. కొన్ని సందర్భాలలో కొందరికి అవతరించిన విషయం తెలిసినప్పుడు, వాస్తవము తెలుసుకోవడం కోసం ప్రయత్నించినప్పుడు కూడ అల్లాహ్ తాలా వారికి మార్గదర్శనము చేస్తుంటాడు.

అల్ జజాయిర్‌కు చెందిన రిజ్వాన్ గారు ఇట్లు వ్రాసారు. అహ్మదియ్యత్‌ను గూర్చి పరిచయం అయిన తరువాత నేను ప్రతి రోజు ఎం.టి.ఏ నే చూసేవాడిని. మా కుటుంబీకులు ఆ చానెల్‌ను చూడకూడదని అడ్డుకునేవారు. ముందుగా మాటలతో చెప్పి, ఆ తరువాత గట్టిగా హెచ్చరించడం మొదలు పెట్టారు. నేను ఈ పరిస్థితిని చూసి దైవాన్ని సహాయమును అడుగగా, ఒక రాత్రి కలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మరియు ఐదుగురు ఖలీఫాలు మా ఇంటికి వచ్చారు. నేను వారి మధ్యలో కూర్చున్నట్లుగా ఆ కలలో చూసాను. ఇది సంక్షిప్తమైన కలయే అయినా కూడ ఇందులో ఒక స్పష్టమైన సందేశము గలదని నేను భావించాను. చివరికి 2009లో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించాను.

ఇలాంటి సంఘటనలు అనేకముగా ఉన్నాయి గాని, నేను మాత్రం ఇక్కడ కొన్నింటిని మాత్రమే ప్రస్తావించాను. ఇలాంటి ఘటనలు క్రొత్తగా జమాఅత్‌లో చేరినవారి విశ్వాసాన్ని పటిష్టము చేస్తాయి. స్వచ్ఛతను, విశ్వసనీయతను పెంచుతాయి. అలాగే పూర్వ అహ్మదీయుల విశ్వాసాలను పెంచుటలో కూడ దోహదపడుతాయి.

**సయ్యిద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 24 నవంబర్ 2017 (24 నభువ్వత్ 1396 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత జుమా ప్రసంగంలో నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఆధారము చేసుకొని ఈ విధముగా తెలిపియుంటిని. వారు (అ) ఇలా తెల్పిరి: ఒకవేళ మానవుడు అసూయను వీడి, అన్ని రకాల మొండివైఖరీలను వదిలివేసి పవిత్రతో అల్లాహ్ తాలాను ప్రార్థించినచో, వ్యాకులతతో నమాజ్‌లు సల్పినచో నలుబది రోజులు పూర్తిగాక ముందే అల్లాహ్ తాలా అతనికి సత్యమును తెలియజేయును. అందుకు అతడు తప్పకుండ నిష్కపటుడు కావలెను, అన్ని రకాల అసూయలను వీడవలెను. అలా కానిచో జరుగు పరిణామమును తెల్పుచు మరల వారిట్లు తెల్పిరి, ఎవరైతే హృదయంలో కపటమును, కోపమును ఉంచుకొని, లేదా సత్యాలోచనను కల్గించుకోకుండా ఉంటారో, వారు చివరికి అల్లాహ్ తాలా మాకు స్వప్నాల ద్వారా ఎలాంటి మార్గదర్శకం చేయలేదని, లేదా మీకు వ్యతిరేకముగా మాకు స్వప్నమును చూపినాడని తెల్పుచుంటారు. అందుకే పవిత్రులై ప్రార్థన చేసిన వారికే అల్లాహ్ తాలా నుండి మార్గదర్శనము లభించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో మరియు వారి జీవితంలో చాలా మందికి అల్లాహ్ తాలా స్వప్నముల ద్వారా మార్గదర్శనము చేసెను.

ఒక సమావేశంలో ఇట్లు ప్రస్తావన వచ్చెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యవంతులని స్వప్నములో చూపినట్లుగా లాహోర్ నుండి ఒక వ్యక్తి లేఖ వచ్చినది. ఈ లేఖ వ్రాసిన వ్యక్తి దాతా గంజ్ బఖ్ష్ దర్గా సమీపంలో నివసించే ఒక మహాత్మున్ని అభిమానించేవాడు. ఈ వ్యక్తి ఆ మహాత్మునితో ఈ విషయంను గూర్చి ప్రస్తావించగా, మిర్జా గారు ఇంతగా అభివృద్ధి చెందడం వారి సత్యతకు నిదర్శనమని ఆ మహాత్ముడు సమాధానం ఇచ్చెను. ఆ సమయంలో ఆ దర్గా వద్ద కూర్చోని ఉన్న మరొక మహాత్ముడు ఆ సమాధానంను ఆలకించి, బాబా మమ్ములను కూడ అడిగి తెలుసుకోనివ్వుమని సమయం కోరెను. మరుసటి రోజు అతడు వచ్చి మిర్జా మౌలా అని అనగా మహాత్ముడని సమాధానం వచ్చినట్లు అతడు తెలుపెను. అందుకు మొదటి మహాత్ముడు మౌలా కాదు మౌలాన అని తెలుపి ఉండవచ్చును, ఎందుకనగా అతడు నీకు, నాకు మనందరికి మౌలాయే కాదా! అని తన అభిప్రాయమును తెలుపెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును గూర్చి విన్న తరువాత ఇలా తెల్పిరి: నేటి కాలంలో స్వప్నములు, దివ్య దృశ్యములు అధికులకు అధికముగా కనిపిస్తున్నాయి. బహుశా అల్లాహ్ తాలా ప్రజలకు స్వప్నాల ద్వారా సందేశమును అందించాలని కోరుచున్నట్లు తెలుస్తుంది. పైగా అల్లాహ్ దూతలు ఆకాశంలో తిరుగుచూ మీరు విశ్వసించండి, మీరు విశ్వసించండి అని ప్రజల హృదయాలలో ప్రేరణ కల్పిస్తున్నారు.

హుజూర్‌ను నిరాకరిస్తూ ఒక పుస్తకమును వ్రాయాలనుకునే మరొక వ్యక్తిని గూర్చిన విషయమును ఇట్లు తెల్పిరి: అతడు నిరాకరిస్తూ పుస్తకము వ్రాయాలనుకున్నప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి స్వప్నములో కనిపించి '' నీవు వారిని నిరాకరిస్తూ పుస్తకము

వ్రాయాలనుకుంటున్నావు కాని వాస్తవానికి మిర్జా గారు సత్యవంతులు” అని తెలిపెను.

**(మ్ఫూజాత్ సంపుటి 4, పుట 188, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)**

సత్యస్వభావం కల్గినవారిని తప్పుడు పనులు చేయకుండ కాపాడుటకు అల్లాహ్ తాలా ఈ విధముగా మార్గదర్శనము చేయుచున్నాడు. అతడు తిరస్కరిస్తుండెను. అతడు హుజూర్ గారికి వ్యతిరేకతలో పుస్తకము వ్రాయాలని నిశ్చయించుకొనెను. కాని అతనిలో గల ఏదో ఒక సద్గుణమును అల్లాహ్ తాలా మెచ్చి, అతడు తలపెట్టి నట్టి చెడు కార్యమును ఇలా స్వప్నము ద్వారా అడ్డుకొనెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో ప్రారంభమైన ఈ పరంపర నేటికి కూడ కొనసాగుచున్నది. సత్యస్వభావికులకు అల్లాహ్ తాలా నేడు కూడ మార్గదర్శనము చేయుచున్నాడు. మార్గదర్శనము కోసం వారు అల్లాహ్ సన్నిధిలో మొకరిల్లినప్పుడు కొన్ని సార్లు వారికి తెలియకుండానే అల్లాహ్ తాలా వారికి మసీహ్ మౌవూద్ అవతరించాడు అని మార్గదర్శనము చేస్తుంటాడు. కొన్ని సందర్భాలలో కొందరికి అవతరించిన విషయం తెలిసినపుడు, వాస్తవము తెలుసుకోవడం కోసం ప్రయత్నించినప్పుడు కూడ అల్లాహ్ తాలా వారికి మార్గదర్శనము చేస్తుంటాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతను గూర్చి అల్లాహ్ తాలా మార్గదర్శనము చేసిన విషయంను గూర్చిన ఒక సంఘటన పశ్చిమ ఆఫ్రికాలో గల మాలి అనే దేశంలో చోటు చేసుకుంది. అక్కడ ఒక వ్యక్తికి ఈ విధమైన అనుభవం ఎదురైనది. అక్కడి ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసిరి. ముస్తఫా దయాలు గారు ఒక రోజు ఇలా ఒక స్వప్నమును చూసిరి. వారు స్వర్గములో ఒక అందమైన గృహములో ఉన్నారు. గృహపు ఒక వైపు నుండి నీరు ప్రవహిస్తుంది. ఆ గృహములో తెల్లని తల పాగ ధరించిన ఒక మహాత్ముని చిత్ర పటము గోడకు తగిలించి ఉన్నది. ఆ స్వప్నము చూసిన కొంత కాలం తరువాత వారు తమ మిత్రున్ని కలుసుకొనుటకు వారి గృహమునకు వెళ్ళగా, అతని మిత్రుని గృహములో ఆ మహాత్ముని చిత్ర పటము గోడకు తగిలించి ఉండడంను చూసిరి. వెంటనే తన మిత్రునితో ఆ చిత్ర పటములో గల మహాత్మున్ని గూర్చి అడిగి తెలుసుకొనగా, వారు వీరు ఇమాం మహ్దీ అని వారికి తెలియ పర్చిరి. అప్పుడు ముస్తఫా దయాలు గారు తాను చూసిన స్వప్నమును వారికి వినిపించి, అహ్మదియ్యత్‌ను గూర్చి మిక్కిలి సమాచారమును సేకరించుటకు ప్రయత్నించిరి. అందుకు వారి ఆ అహ్మదియ్య మిత్రుడు ఈ రోజు మా మాసిక సమావేశం గలదు. కావున మీరు కూడ మాతో రండి. అక్కడ మా ముబల్లిఘ్ గారితో మీరు అన్ని రకాల ప్రశ్నలు అడుగవచ్చునని వారికి తెలిపిరి. ఫలితముగా ముస్తఫా దయాలు గారు ఆ సమావేశంలో పాల్గొనిరి. ఆ సమావేశం తరువాత తాము అహ్మదీయత్‌ను స్వీకరిస్తున్నట్లుగా ప్రకటించుకొనిరి. అంతేగాకా ఈ సత్యాన్ని తమ సోదర, సోదరీమణులు కూడ స్వీకరించినచో బాగుంటుందనే అభిప్రాయమును కూడ వ్యక్తపర్చిరి. కావున వారు తమ ఇంటికి వెళ్ళి వారి సోదర సోదరీమణులకు ఈ సత్యాన్ని వివరించి కుటుంబ సమేతముగా వచ్చి ఇన్షా అల్లాహ్ మరుసటి రోజు బైఅత్ చేస్తామని సమయంను కోరిరి. ఆ విధముగా వారు తమ గృహమునకు వెళ్ళి మరుసటి రోజు ఉదయం ఫజర్ నమాజ్‌కు కొంత సమయం ముందుగానే తమ సోదర సోదరీమణులను ఏకం చేసి వారికి వారు చూసిన స్వప్నమును మరియు వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించబోవుచున్న విషయంను గూర్చి తెల్పి వారి అభిప్రాయమును కూడ తెలుపమని కోరగా, వారి సోదర సోదరీమణులందరు వారిని దూషించిరి. పైగా ఇలాంటి నూతన ధర్మమును నీవు స్వీకరించ వలసిన అవసరం లేదని కూడ హెచ్చరించిరి. కాని ముస్తఫా దయాలు గారు మాత్రం తాను అహ్మదియ్యత్‌ను తప్పకుండా స్వీకరిస్తానని వారికి తేల్చి చెప్పిరి. మరల వారిట్లు తెల్పిరి. ఫజర్ నమాజ్ తరువాత మరల నిద్ర పట్టినది. అప్పుడు వచ్చిన స్వప్నములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వారిని హజర్ అధ్యాయపు 30వ సూక్తి నుండి 33వ సూక్తి వరకు పఠించమని హితోపదేశం చేసిరి. నిద్ర నుండి మేల్కొనిన తరువాత వారు మిషన్ హౌజ్‌కు వచ్చి వారి సోదర సోదరీమణుల అభిప్రాయమును వెల్లడించిరి. ఆపై వారు చూసిన స్వప్నమునకు భావమును తెలుపమని కోరుకొనిరి. అందుకు మన ముబల్లిఘ్ గారు వారు చెప్పిన అధ్యాయపు సూక్తులను పవిత్ర ఖుర్ఆన్ గ్రంథములో నుండి తీసి చూపించిరి. అందులో ఆదమ్‌ను సృష్టించడం, దైవ దూతలు సాష్టాంగం పడడం, ఇబ్లీస్ నిరాకరించడంను గూర్చిన వాస్తమును గలదు. ఆ స్వప్నము అర్థంను తెల్పుచూ ముబల్లిఘ్ గారు వారితో “ ఈ రోజు ఉదయం మీతో జరిగిన సంఘటన తరువాత మీరు బైఅత్ చేయాలని నిశ్చయించుకోవడం వాస్తవానికి దైవదూతల స్వభావంను స్వీకరించడం అని అల్లాహ్ తాలా ఈ విధముగా మార్గదర్శనము చేశాడు ” అని తెల్పిరి. అందువలన ముస్తఫా దయాలు గారు వెంటనే బైఅత్ చేసి జమాఅత్ వ్యవస్థలో చేరినారు. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన నేడు వారు ఎంతో ఉత్సాహంతో సేవలందిస్తున్నారు.

అదే విధముగా అయివరీకోస్ట్‌కు చెందిన గ్రాండ్ లాహూ పట్టణపు నివాసి అయినా కూడా అదమా అను నూతన అహ్మదీయ మిత్రుడు తన ఒక స్వప్నము ద్వారా బైఅత్ చేసిన సంఘటనను గూర్చి ఇలా తెల్పిరి. నేను ఒక స్వప్నమును ఈ విధముగా చూశాను. నేను నమాజ్ సల్పుటకు మస్జిద్‌కు వెళ్ళాను. అక్కడ నమాజ్ సల్పువారితో మస్జిద్ నిండి ఉండడంను నేను చూశాను. నేను ఒక ప్రక్కకు నమాజ్ సల్పుటకు ముసల్లను పరిచాను. ఇంతలో ఒక వ్యక్తి వచ్చి నేను ఏ వర్గమునకు చెందిన ముసల్మానుడనని నన్ను ప్రశ్నించెను. అంతేగాకా నా ముసల్లను లాగుకోవడం జరుగుతుంది. అతనికి నేను అహ్మదీయ ముసల్మానుడనని సమాధానం ఇచ్చాను. అందుకు ఆ వ్యక్తి నీవు అహ్మదీయుల మస్జిద్‌కు వెళ్ళి నమాజ్ సల్పుము అని నాకు చెప్పెను. చివరికి ఈ విధముగా నాకు సంతృప్తి కల్గింది. నేను బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించాను.

అదే విధముగా యమన్ దేశస్థురాలైన జమీలా గారు తాను అహ్మదీయ జమాఅత్‌ను స్వీకరించుటకు ప్రేరేపించిన సంఘటనను ఈ విధముగా తెల్పిరి. అహ్మదియ్య జమాఅత్ గూర్చి పరిచయం కాక ముందు నేను చాలా కాలం సౌది అరబ్‌లో ఉంటిని. అక్కడ నేను సూఫి ఇజం పట్ల ఆకర్షితురాలినైతిని. అంతేగాకా హజ్రత్ అబ్దుల్ ఖాదిర్ జీలాని రహ్మతుల్లాహి అలైహి గారి రచనలు నాకు ఎంతో బాగా నచ్చినవి. వారు ప్రస్తావించిన పద్ధతిని అనుసరించడం వలన నాకు ఎంతో సంతృప్తి, ఆధ్యాత్మిక భావన కలుతుండేది. ఆ విధానం, వారు చేసే ఆరాధనలు, స్మరణలు ఏ విధముగా ఉండుననగా, నూరు మార్లు సూరహ్ ఫాతిహ్, ఆయాతుల్ కుర్సి, సూరహ్-ఏ- ఇఖ్లాస్ చదువిన తరువాత వేయ్యి మార్లు దురూద్ షరీఫ్ వేయ్యి మార్లు అస్తగ్ఫిరుల్లాహ్ పఠించేవారు. ఇది సూఫీల ఆరాధనల విధానం. మరల వారిట్లు తెల్పిరి. ఇలాంటి ఏకాంత రోజులలోనే ఒక రాత్రి వేళ స్వప్నమును చూశాను. చంద్రుని వలే ఉన్న ఇక పెద్ద నక్షత్రము భూమిపై వెలసింది. ఆపై భూమిపై నడుస్తుంది. ఆ తరువాత మా ఇంటి పై కప్పు ద్వారా అది మా గృహములోకి ప్రవేశించినది. నేను భయాందోళనలో ఉండగానే నిద్రలో నుండి మేల్కొంటిని. ఆ తరువాత కొన్ని రోజులకు మరొక స్వప్నములో నేను మరొక ఐదు నక్షత్రములను చూసితిని, కాని అవి ముందు చూసిన నక్షత్రము కన్న పరిమాణంలో చిన్నవిగా ఉండెను. జమీలా గారికి బహుశా అర్థం కాకపోవడం వలన స్పష్టముగా తెలుపలేక పోయినది. వారు ముందు చూసిన నక్షత్రము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు, ఆ తరువాత చూసిన ఐదు నక్షత్రములు వారి ఖలీఫాలు. మొత్తానికి మరల వారిట్లు తెల్పిరి. ఎం.టి.ఏ ద్వారా నాకు జమాఅత్‌ను గూర్చి తెలిసిన తరువాత జమాఅత్‌ను గూర్చి తెలుసుకోవాలనే ఆకాంక్ష నాలో అధికమైనది. ఎం.టి.ఏ వీక్షిస్తున్నంత సమయం నాలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పట్ల ప్రేమ పెరుగుచూ ఉండేది. తమరే ఈ కాలపు ఇమాం అని నాలో నమ్మకం పెరిగిపోసాగింది. ఈ మధ్య కాలంలోనే నేను అల్ అహవారుల్ ముభాషిర్ కార్యక్రమమును చూశాను. అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతను తెలుసుకొనువారు ఇస్తఖార చేస్తూ అల్లాహ్ తాలాతో మార్గదర్శనము కోరుతూ దుఆ చేయాలని చూపించడం జరిగింది. అందులో తెల్పిన విధముగానే నేను రెండు రకాతులు నమాజ్

సల్పడం ప్రారంభించాను. అదే రోజు రాత్రి నేనొక స్వప్నమును చూశాను. నేను పవిత్రమైన మక్కా నగరంలో ప్రజా సమూహంలో ఉన్నాను. ప్రజలు తమ కాళి వ్రేళ్లపై నిలుస్తూ, తమ మెడలను ఎత్తుచూ ఒక వ్యక్తిని దర్శించుకొనుటకు ప్రయత్నిస్తున్నారు. ఇంతలోనే ఒకరు ఇలా గట్టిగా ప్రకటించసాగిరి. ఓ ప్రజలారా! మీ ఇమాం వచ్చారు. ఓ ప్రజలారా! మీ ఇమాం మహ్దీ వచ్చారు. ఇంతలోనే నేను వారిని చూచుటకు అటువైపు తిరిగి చూశాను. ఇంతలోనే హజ్రత్ ఇమాం మహ్దీ అలైహిస్సలాం ఒక ఎత్తైన ప్రదేశంలో ప్రజలందరికి కనిపించే విధముగా నిలుచుండిరి. వారి ముఖము నిండు చంద్రుని వలే ప్రకాశిస్తు ఉండెను. కనులలో బాధతప్త భావన కలుగసాగెను. నేను చాలా శ్రద్ధతో వారి ముఖమును తిలకించాను. నేను ఎం.టి.ఏలో చూసిన వ్యక్తి ముఖము వలే వారి ముఖ కవలికలు ఉండెను. ఈ దృశ్యమును చూడగానే నా కన్నులు కన్నీరు కార్చెను. అనంతరం నేను గట్టిగా రోధించసాగితిని. నేను ఈ స్వప్నమును చూసిన సమయంలో నా భర్త మెలుకువతో ఉండెను. అతడు నన్ను మేల్కొపి ఎందుకు అంత బాధతో రోధిస్తున్నావని నన్ను అడిగెను. నేను మేల్కొని చూడగా నా కన్నుల నుండి కన్నీరు కారుచుండెను. ఈ స్వప్నము తరువాత వీరు ఈ కాలపు ఇమాం అని నాకు పూర్తి నమ్మకం కల్గింది. అందుకే నేను ఆ ఇమాం గారి బైఅత్ చేయవలెనని నిశ్చయించుకొంటిని. వీరు యమన్‌కు చెందిన వారు, నేడు యమన్ దేశ పరిస్థితులు చక్కగా లేవనే విషయం అందరికి తెలుసు. వారి ప్రక్క దేశమైన సౌది అరబ్ వారి దేశానికి చెందిన ఆకాశ మరియు సముద్ర మార్గాలను మూసివేసింది. అన్ని రకాల సహాయ సహకారాలను అడ్డుకోవడం జరుగుతుంది. అమాయకపు పిల్లలు, మహిళలు, వృద్ధులు అహారం మరియు వైద్య సదుపాయాలు అందక పోవడం వలన మరణిస్తున్నారు. ముసల్మానులు ముసల్మానులనే హతమార్చుతున్నారు. వీటన్నింటికి గల ముఖ్యకారణం కేవలం వారు ఈ కాలపు ఇమాం మహ్దీని విశ్వసించకపోవడమే. వారి కోసం కూడ దుఆ చేయగలరు. అల్లాహ్ తాలా వారి పరిస్థితులను మెరుగు పరుచుగాకా!, వారు స్వతంత్రముగా, సౌకర్యవంతముగా జీవితం కొనసాగించుదురు గాకా!, అల్లాహ్ తాలా వారిని కటాక్షించు గాకా!.

కొందరు సత్యస్వభావికులు అహ్మదియ్యత్ సత్యమైనదే అని తెలిసినప్పటికి బైఅత్ చేయకుండా ఉంటారు. అలాంటి వారిని కూడ అల్లాహ్ తాలా ఏ విధముగా బైఅత్ పరంపరలో చేర్చి జమాఅత్ వ్యవస్థతో ముడి వేస్తాడో ఈ సంఘటన ద్వారా మనకు తెలుస్తుంది. ఇలాంటి ఒక విషయమును తెల్పుచూ మాలి దేశపు కాయి ప్రాంతానికి చెందిన మన ముఅల్లిమ్ గారు ఇలా వ్రాసిరి. అబ్దుల్ హయ్యి జాబి అనే ఒక మిత్రుని సమీప బంధువు రమజాన్ మాసపు చివరి రోజులలో అకస్మాత్తుగా మరణించెను. వారు ఒక రోజు స్వప్నములో మృతి చెందిన తన బంధువుతో ఒక బస్సులో ప్రయాణం చేస్తుండెను. ఆ బంధువు అతనితో నీవు చేరాలనుకుంటున్న జమాఅత్ సత్యమైనది, నేను కూడ ఆ జమాఅత్‌లోనే చేరుతున్నాను అని వారికి తెల్పిరి. అబ్దుల్ హయ్యి జాబి గారు క్రమం తప్పకుండా మన రేడియో ప్రసారాలను వినేవారు. మనస్ఫూర్తిగా అహ్మదియ్యత్‌ను స్వీకరించినప్పటికి బాహ్యముగా మాత్రం వారు బైఅత్ చేయలేక పోయిరి. కాని ఆ స్వప్నము చూసిన తరువాత ఒక రోజు వారు ఫోన్ చేసి నేను కాయి జమాఅత్‌కు చాలా దూరంలో ఉంటున్నాను. మీ రేడియో ప్రసారాలను, ప్రచార కార్యక్రమాలను క్రమం తప్పకుండా వింటున్నాను. నేను ఇలా ఒక స్వప్నమును కూడ చూసాను. కావున నేను బైఅత్ చేయాలని నిశ్చయించుకున్నాను. కావున మీరు నా బైఅత్‌ను స్వీకరించండి, నేటి నుండి నేను అహ్మదీయుడిని అని తెల్పిరి.

ఈజిప్టుకు చెందిన మరొక మిత్రులు మహ్మూద్ ఘరీబ్ గారు ఇట్లు వ్రాసిరి. నేను 9 సంవత్సరాల వయస్సు నుండి స్వప్నములో ఒక గౌరవప్రదమైన వినికిడిని వింటున్నాను. ఆ ధ్వని నా చెవులలో మారు మ్రోగుచున్నది. దానిని నేను అర్థం చేసుకోలేక పోయేవాడిని. కాని ఆ శబ్దమును విన్నప్పుడు భయం కలుగేది. 2010వ సంవత్సములో ఎం.టి.ఏ అల్ అరబియతో నాకు పరిచయం ఏర్పడింది. అందులో షరీఫ్ ఔదహ్, అసద్ మూసా ఔదహ్ గార్ల స్వరములో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి పలు ఉపదేశపు పంక్తులను ఆలకించగా నేను 9 సంవత్సరాల వయస్సులో చూసిన స్వప్నములో వినిపించిన వినికిడి గుర్తుకు వచ్చెను. అందువలనే నేను ఆ తరువాత నుండి ఎంతో శ్రద్ధతో ఎం.టి.ఏ కార్యక్రమాలను చూడడం ప్రారంభించాను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి రచనలు, పద్యాలు నా మనస్సును ఎంతగానో ప్రభావితం చేశాయి. ఆం౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి రూపమును ఆలోచిస్తుండగా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి రూపము కళ్ళ ముందు కదులుతుండేది. ఒక రోజు నేను ఎం.టి.ఏ కార్యక్రమాలను చూస్తుండగా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి చిత్ర పటమును కూడ చూపసాగిరి. నేను ఆ చిత్ర పటమును చూస్తు, నేను దేవుని ప్రమాణ పూర్వకముగా నిన్ను ప్రశ్నిస్తున్నాను, నీవు నీ ప్రకటనలో సత్యవంతుడివేనా? కాదా? అని అడిగితిని. ఆ తరువాత నేను నా పనిపై బయటకు వెళ్లాను. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చాక నేను ఎం.టి.ఏ కార్యక్రమాలను చూస్తుండగా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి ఈ ఉపదేశము ప్రసారమవుచుండెను. అనగా ఓ జాతి ప్రజలారా! నేను నిశ్చయముగా దేవుని వైపు నుండి అవతరించబడ్డాను, నేను నిశ్చయముగా దేవుని నుండి అవతరించబడ్డాను, నేను నిశ్చయముగా దేవుని నుండి అవతరించబడ్డాను. నేను నా దేవుని సాక్షిగా తెల్పుచున్నాను. నేను నిశ్చయముగా దేవుని నుండే అవతరించబడ్డాను. ఈ ఉపదేశమును వినడంతోనే నేను మోకాళ్లపై కూర్చుండి పోయాను. టి.విలో వస్తున్న హుజూర్ గారి చిత్ర పటముకు ఒక్కసారిగా ముద్దులు ఇస్తూ అలైకస్సలాము, అలైకస్సలాము అని చెప్పడం ప్రారంభించితిని. ఈ విధముగా ఒక్క క్షణములోనే అహ్మదియ్యా జమాఅత్‌యే నా సర్వస్వంగా మారింది. ఆ తరువాత నేను బైఅత్ చేశాను.

ఉర్దన్ నుండి మరొక మిత్రుడు జమీల్ సర్‌హాన్ గారు తన బైఅత్ సంఘటనను తెల్పుచూ ఇట్లు వ్రాసిరి. 1992వ సంవత్సరములో ముస్లిం సమాజం అనేక సమస్యలలో, ఇబ్బందులో చిక్కుకున్నప్పుడు ఉత్తమమైన సమాజం అని పేర్కొనబడిన ఈ సమాజమునకు ఇన్ని కష్టాలు ఎందుకు ఎదురవుచున్నాయని ఒక రాత్రి ఆలోచిస్తూ పడుకున్నాను. ఆశ్చర్యకరమైన విషయమేమనగా ఉత్తమ సమాజం అని పేర్కొన్న బడిన తరువాత ముసల్మానులు వర్గాలుగా చీలిపోయి, అసమాన్యతలకు గురి అవుతున్నారు. పరస్పరం తగువులాడు కుంటున్నారు. నేడు కనిపిస్తున విధముగా మన ధర్మము లేదు కదా? అనే ఆలోచన నా మదిలో నుండి బయటకు వస్తున్నది. ఖచ్చితముగా ఏదో విషయంలో ఈ సమాజం నిర్లక్ష్యధోరణిని వహిస్తుందని గ్రహించాను. ఇలా ఉండగా ఒక రోజు రాత్రి నేను ఒక స్వప్నమును చూశాను. చక్కటి మరియు పటిష్టమైన ఒక దారిలో నేను ఒంటరిగా నిలబడి ఉన్నాము. ఇంతలోనే ఒక అత్యాధునికమైన మర్సడీజ్ కారు వస్తుంది. అందులో డ్రైవరు ప్రక్క సీటులో ఒక వ్యక్తి కూర్చుని ఉన్నాడు. అతడే కారు నడుపుటలో మార్గదర్శనము చేస్తున్నాడు. నేను డ్రైవర్ సీట్‌లో కూర్చున్నాను. అంతలోనే నేను ఇమాం మహ్దీ గారి ప్రక్కన కూర్చున్నానని నా మదిలో ఒక ఆలోచన కల్గింది. దాని వలన నాలో ఆందోళన మొదలైనది. కారు ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా దారిలో నల్లటి ముఖ కవళికలు గలవారు తారసపడ్డారు. దారికి ఇరువైపుల వారు వరుసలో నిలబడి ఉన్నారు. వారి వద్ద అతి సాధారణమైన ఆయుధాలు కూడ ఉన్నాయి. వారు మాపై ఒక్కసారిగా కాల్పులు జరిపారు. కాని మాకు ఎలాంటి బుల్లెట్లు తగల లేదు. మేము సురక్షితముగా మా గమ్యంనకు చేరుకున్నాము. మరల వారిట్లు తెల్పిరి స్వప్నములోనే నేను కారును ప్రక్కకు నిలిపివేశాను. ఇంతలోనే హజ్రత్ ఇమాం మహ్దీ గారు నన్ను క్రిందికి దిగి, కారు డిక్కి తేరవమని ఆదేశించిరి. నేను క్రిందికి దిగి డిక్కి తెరచి చూడగా అందులో కర్రలతో చేసిన ఒక అందమైన పెట్టె కనిపించినది. అందులో 5 సంవత్సరాల అందమైన బాలుడు ఉన్నాడు. ఆ బాలుడు నన్ను పరీక్షించి చూడసాగెను. నేను మేల్కొనగానే ఆ స్వప్నము వలన చాలా ఆనందించితిని. ఖచ్చితముగా అల్లాహ్ తాలా నుండి ఇందులో ఒక సందేశము గలదు. ఆ స్వప్నము యొక్క అర్థమును నేను ఈ విధముగా గ్రహించాను. ఆత్యాధునికమైన నూతన వాహనం అనగా ఒక క్రొత్త జీవితం అని, నల్లటి ముఖ కవళికలు

గలవారు కాల్చు జరపడం, మాపై ఆ కాల్పులు ఎలాంటి ప్రభావం చూపకపోవడం అనగా ప్రారంభించే నూతన జీవితాన్ని ఇష్టపడని వారి నిరాధారణమైన ఆరోపణలు, అభాండాలని, అందమైన పెట్టెలో రహస్యాలు దాచిపెట్టపడునని, 5 సంవత్సరాల బాలుడనగా 5 సంవత్సరాలలో పూర్తి కాబోయే సంతోషకరమైన శుభ సూచికలని గ్రహించాను. విచిత్రమైన విషయమేమనగా, నేను నా స్వప్నమునకు చేసుకున్న అర్ధంనకు అనుగుణముగానే నా జీవితంలో మార్పులు చోటు చేసుకున్నాయి. జమాఅత్ అహ్మదియ్యతో పరిచయం ఏర్పడిన తరువాత నా జీవితం ఒక క్రొత్త దిశలో ప్రయాణించడం మొదలు పెట్టింది. అంతేగాకా 5వ ఖలీఫా గారి కాలంలో నేను జమాఅత్‌లో చేరు భాగ్యమును పొందినాను. మరల వారిట్లు తెల్పిరి. నేను మా గ్రామములో ఒక్కడినే అహ్మదీయుడిని. ఇమాం మహ్ది అవతరణ గూర్చి నేను ప్రకటణ చేయగానే బంధు మిత్రులు, పొరుగు వారు నన్ను శత్రువుడిని చూసినట్లు చూడసాగిరి. మస్జిద్‌లలో నుండి నేను మార్గభ్రష్టుడననే ఫత్వాలు జారి చేయబడినాయి. అప్పుడు నేను ఈ నూతన జీవితమును పరిపూర్ణ దశకు చేర్చమని అల్లాహ్‌తో దుఆ చేయగా, నాకు తెలియని కొందరితో అల్లాహ్ తాలా నాకు పరిచయాన్ని కల్పించాడు, వారే నా బంధు మిత్రువులై నా వెన్నంటి ఉన్నారు.

సిరియాకు చెందిన మరొక మిత్రుడు ముహమ్మద్ అబ్దుల్లాహ్ గారు ప్రస్తుతం కెనడాలో ఉంటున్నాడు. వారు తమ వృత్తాంతమును ఈ విధముగా తెల్పిరి. నేను సేల్స్ మేన్‌గా పని చేయుచుంటిని. నా కష్టమర్లలో గల ఒక వ్యక్తి కుమారుడితో నాకు పరిచయం ఏర్పడింది. ఆ నవ యువకుడు అహ్మదీయుడు. అతనితో పరిచయం పెరిగిన తరువాత ఒక రోజు అతడు జమాఅత్ అహ్మదియ్య ప్రాథమిక సిద్ధాంతాలను గూర్చి, అది నిర్వహిస్తున్న కార్యకలాపాలను గూర్చి వివరించెను. పైగా అతడు నాకు అరబీ భాషలో అనువాదించబడిన ఇస్లాం తత్వజ్ఞానం అనే పుస్తకమును చదువుటకు ఇచ్చెను. నేను ఆ పుస్తకమును చదవి చాలా ప్రభావితుడిని అయ్యాను. అందులో పేర్కొనబడిన వాస్తవ పలుకులు నాకు ఎంతగానో నచ్చాయి. అలా ఒక సంవత్సరము వరకు నేను జమాఅత్ పుస్తకాలను ఆధ్యాయనం చేశాను. అంతేగాకా ఎం.టి.ఏ అల్ అరబియాను కూడ క్రమం తప్పకుండా చూసేవాడిని. ఒక సంవత్సరము పాటు జమాఅత్ పుస్తకాలను చదవడం వలన, క్రమం తప్పకుండా ఎం.టి.ఏ కార్యక్రమాలను చూడడం వలన, జమాఅత్ సిద్ధాంతాలను పరిశీలించిన తరువాత జమాఅత్‌లో చేరిపోవాలనే ఆకాంక్ష నా మదిలో కల్గినది. కాని నేను నా అంతర్గత అపరిశుభ్రత వలన ఇంతటి పవిత్ర జమాఅత్‌లో చేరుటకు నేను అర్హుడిని కాను అని భావించేవాడిని. ఆ ప్రామాణికం వరకు చేరుకొను మార్గాలు నాకు తెలియకుండెను. అందుకే నేను ఆ మిత్రుడితో మరి కొంత మంది అహ్మదీయులతో నా పరిచయమును పెంచమని కోరగా, అతడు తన గృహములోనే ఇతర అహ్మదీయులతో పరిచయం చేయుటకు ఏర్పాట్లు సిద్ధం చేసెను. ఆ సత్పుర్షులతో ఆధ్యాత్మిక జీవన విధానమును గూర్చి చర్చించగా, నా ఆధ్యాత్మిక దప్పిక తీరనిదని నేను భావించాను. అలా నాకు సంతృప్తి కల్గింది. ఎందుకనగా దేవుడు నన్ను వృధా చేయడు, తప్పకుండా నాకు మార్గదర్శనమును చేయును అనే నమ్మకం నాకు సత్యస్వప్నాల ద్వారా కల్గింది. అలా నేను ఇస్తెఖార చేయడం ప్రారంభించాను. ఆ సమయంలో నేను నా ఉద్యోగం వలన డెన్మార్క్‌లో ఉన్నాను. కాని నా భార్య మరియు కుటుంబ సభ్యులు అందరు హలబ్‌లో ఉండేవారు. నేను ఇస్తెఖార చేస్తున్న సమయంలో నా భార్యకు ఫోన్ చేసి ఈ మధ్య కాలంలో ఏమైన స్వప్నములు వచ్చినచో తప్పకుండా నాకు వినిపించమని కోరాను. మరల వారిట్లు తెల్పిరి. కొన్ని రోజుల తరువాత వచ్చిన రాత్రి నా పట్ల లైలతుల్ ఖద్ర్ రాత్రిగా నిరూపితమైనది. నేను ఒక గొప్ప సత్య స్వప్నమును చూసితిని. ఒక విధేయుడు సత్య పురుషుడైన నా బంధువుని నేను స్వప్నములో చూశాను. అతడు ఒక కాగితమును నా చేతిలో పెట్టుచూ ఇది ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తరుపున అని చెప్పి నాకు అందించెను. నేను ఎంతో ఉత్సాహముతో ఆ కాగితమును తెరచి చూశాను. అందులో అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్‌ఖాతహు అని వ్రాసి ఉన్నది. నేను నిద్ర లేచి ఎంతో సంతోషించాను. ఆ సంతోషంలో నా నాలుకపై ఈ సూక్తి జారీ అయ్యెను.

అనగా అందులో సుఖ: సంతోషాలతో, నిర్భయముగా ప్రవేశించుము. ఇందులో జమాఅత్‌లో చేరుటకు కావలసిన ఒక స్పష్టమైన సందేశం గలదు. ఇది నేను చేయుచున్న ఇస్తెఖారకు సమాధానమని నాలో నమ్మకం కలిగెను. కావున నేను బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించితిని.

సిరియాకు చెందిన మరొక మహిళ తన బైఅత్ ఘటనను ఇలా తెల్పినారు: అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి మాకు తెలియక ముందు నేను, నా సోదరి ఒక జమాఅత్‌ను సత్యమైన జమాఅత్ అని భావించి అందులో చేరినాము. కాని ఆ జమాఅత్ వారు ధర్మ శాస్త్రము పేరుతో స్వీయధర్మ శాస్త్రమును రూపొందించుకున్నారనే విషయం మాకు తరువాత తెలిసింది. ఆ తరువాత నేను అల్లాహ్‌తో నీ నిజమైన జమాఅత్ ఏది? నీ సహాయ సహకారములు ఏ జమాఅత్‌కు అందుచున్నవి? అని రోదిస్తూ అర్ధించాను. ఇలా క్రమం తప్పకుండా అనేక రోజులు దుఆ చేసిన తరువాత ఒక రోజు ఏదో ఒక మహజ్వల కాంతి నా శరీరంలోకి ప్రవేశించినట్లుగా నాకు అనిపించింది. ఈ పరిస్థితి తరువాత నేను అధికముగా దుఆలు చేయడం ప్రారంభించాను. ఇలా దుఆలు చేస్తున్నప్పుడు నా శ్వాస ఆగిపోయినంత పని అయ్యేది. అంతేగాకా ఆ సమయంలో ఒక వ్యక్తి నా ప్రక్కకు వచ్చి నిలుచున్నట్లుగా నాకు అనిపించేది. ఆయన నాకు సహాయం చేయుటకు వచ్చినాడని ముందుగా నేను భావించేదానిని, ఆయనను చూసి ఈ వ్యక్తి ఎవరై ఉంటారు? అని ఆలోచించేదానిని. కాని అందుకు నాకు ఎలాంటి సమాధానం లభించేది కాదు. ఫలితముగా నేను మరుసటి రోజు నుండి అధికముగా రోదించడం ప్రారంభించాను. అయినా కూడ నాపై ఆ స్థితియే ఆవహించి ఉండేది. ఆ వ్యక్తిని రెండవ సారి చూశాను, ఆ తరువాత మూడవ సారి చూశాను. కాని ఎవరో తెలియడం లేదు. అందుకే ఈ వ్యక్తి ఎవరు? ఈ సానుభూతి పరుడు పదే పదే నాకే ఎందుకు కనిపిస్తున్నాడు? అని నేను అల్లాహ్ తాలాను గట్టిగా ప్రశ్నించాను. కొంత కాలం తరువాత నా ఈ ప్రశ్నకు సమాధానం లభించింది. జరిగిన వాస్తవమేమనగా, నేను , నా సోదరి మరియు మా పిన్నమ్మ ఒక చోట కూర్చుని నేటి కాలంలో మసీహ్ మౌవూద్ అవతరించి ఉండవలసింది అని చర్చించుకోసాగితిమి. అంతేగాకా నేటి కాలంలో మసీహ్ మౌవూద్ అవతరించాడని టి.విల ద్వారా ప్రచారం జరుగాలి, కాని మన మౌల్వీలు టి.విలు చూడడాన్ని నిషేధించారు. కొన్ని ప్రాంతాలలో ప్రత్యేకించి అరబ్ దేశాలలో మౌల్వీలు టి.విలు చూడకూడదని ఆదేశాలు జారి చేశారు. మరల ఇలా అనిరి: ఒకవేళ టి.విలు చూడకపోయినచో వారి అవతరణ గూర్చిన విషయం మనకు ఎలా తెలుస్తుంది?. పరస్పర చర్చల తరువాత మౌల్వీల ఫత్వాలను లెక్క చేయకుండా టి.విలను కొనుగోలు చేసి చూడాలని నిర్ణయించుకున్నాము. ఆ తరువాత నేను ఒక రాత్రి విచిత్రమైన స్వప్నమును చూశాను. ఆ స్వప్నము నాలో పూర్తిగా మార్పును తీసుకవచ్చింది. నేను ఒక విశాల మైదానంలో ఉన్నాను. ఒక కారులో కొందరు వ్యక్తులు రావడంను గమనించాను. ఆ కారు పై భాగంలో సాటిలైట్‌కు చెందిన ఒక డిష్ ఉన్నది. వారి కారు ఆ మైదానంలో నా ముందుకు వచ్చి ఆగింది. అందులో నుండి కొందరు వ్యక్తులు దిగి డిష్‌కు సంబంధించిన సామాగ్రిని నేలపై పెట్టసాగిరి. వారిలో ఒక వ్యక్తి అరబ్బు దేశీయుల వస్త్రాధరణతో ఉన్నాడు. అతని ముఖము వెలుగులతో ప్రకాశిస్తున్నది. ఒక్కసారిగా ఆ వ్యక్తి మైదానం మధ్యలో నిలబడి, సోదరి మీరు ఇక్కడ ఏమి చేస్తున్నారు అని నన్ను ప్రశ్నించెను. అతని ప్రశ్నకు సమాధానం ఇచ్చుటకు బదులు మీరు ఇక్కడ ఏమి చేస్తున్నారని నేను కూడ అతనిని ప్రశ్నించితిని. మేము ఒక నూతన టి.వి చానెల్‌ను ప్రారంభిస్తున్నాము, మీరు ఆ చానెల్‌ను చూసెదరా? అని మరల నన్ను ప్రశ్నించెను. అందుకు నేను తప్పక చూస్తాను అని సమాధానం ఇచ్చాను. ఈ సంభాషణ తరువాత నాకు ఒక్కసారిగా మేలుకువ వచ్చింది. మరుసటి రోజు నుండి టి.వి చూచుటకు కావలసిన ఏర్పాట్లు అన్నియు చేసుకున్నాము. వివిధ భాషలకు చెందిన చానల్స్‌ను చూస్తుండగా అందులో ఒక చానల్ మాత్రం మిగిత చానల్స్‌కు భిన్నముగా, పురాతన కాలపు చానల్‌గా కనిపించింది. అందువలన ఇతర

చానల్స్‌ను వదిలి కొంతసేపు ఆ చానల్‌నే చూశాము. అది ఎం.టి.ఏ చానల్, అందులో అల్ అహ్‌వారుల్ ముభాషిర్ అనే కార్యక్రమం ఆ సమయంలో ప్రసారం అవుతుంది. నేను ఆ కార్యక్రమమును చూస్తున్నంత సేపు ఆ కార్యక్రమ నిర్వాహకుడిని ఎక్కడో చూసినట్లుగా అనిపించింది. అందుకే పదే పదే అతనినే గమనిస్తు ఉన్నాను. అప్పుడు ఆ విశాల మైదానంలో సాటిలైట్ చానల్ ప్రారంభిస్తుండగా చూసిన వ్యక్తి ఇతనేనని గుర్తుకు వచ్చింది. అంతేగాకా ఆ స్వప్నములో నేను మీ చానల్‌ను చూస్తానని కూడ వారితో వాగ్దానము చేశాను. కావున అలా నేను చేసిన వాగ్దానాన్ని నెరవేర్చుకోవడం కోసం ఆ చానల్‌ను చూడడం అలవాటు చేసుకున్నాను. అంతేగాకుండా క్రమం తప్పకుండా ఆ చానల్‌లో ప్రసారమయ్యే కార్యక్రమాలను చూసేవారము. అలా అలవాటు ప్రకారం ఆ చానల్‌ను చూస్తుండగా ఒక రోజు అందులో ఇమాం మహ్దీ, మసీహ్ మౌఊద్ అనే పదాలు విని ఒక్క సారిగా శ్రద్ధ వహించితిమి. ఇంతలోనే ఆ టి.విలో ఒక ఫోటోను చూపిస్తూ, దాని క్రింద ఇమాం మహ్దీ, మసీహ్ మౌఊద్ అని వ్రాసి ఉంది. నాలో కుతుహలం ఇంకా పెరిగింది. ఇంతలోనే మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి రచనలను వినిపించడం ప్రారంభించారు. అందులోని మొదటి వాక్కుయే నన్ను పూర్తిగా ప్రభావితం చేసింది. ఆ వాక్కు **వల్లాహి ఇన్ని మినల్లాహి ఆతైతు వమ అఫతరైతు వ ఖద్ ఖాబ మన్ ఇఫ్తర** అనగా నేను అల్లాహ్ వద్ద నుండే అవతరించాను. నేను అసత్యుడను కాను, నిశ్చయముగా అసత్యుడు అసఫలీకృతుడై పోతాడు, నష్టపోతాడు. నేను ఈ వాఖ్యలను వినగానే ఇవి సత్యవంతుని రచనలు అని గ్రహించాను. ఖచ్చితముగా ఈ వ్యక్తి సత్యవంతుడు, ఇతడే మసీహ్ మౌఊద్, ఇమాం మహ్దీ. ఈ వాఖ్యల మధ్యలో మరొకసారి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి ఫోటోను చూపించడం జరిగింది. నేను ఆ ఫోటోను చూసి అచేతనావస్థలో నిలబడి పోయాను. ఎందుకనగా కొంత కాలం క్రితం వీరినే నేను స్వప్నములో దర్శించుకొన్నాను. అప్పుడు నేను రోదిస్తూ అల్లాహ్ తాలాతో నీ సత్య ధర్మము ఏది? నీ సహాయ సహకారములు ఎవరికి అందుచున్నాయి? అని ప్రశ్నించినప్పుడు వీరే నా సహాయానికై వచ్చారు. వీరిని చూసే ఈ వ్యక్తి ఎవరని నేను నా మనస్సులో ఆలోచించే దానిని. కాని నేడు టి.విలో వారి చిత్ర పటమును చూసిన తరువాత నా స్వప్నమునకు అర్థం తెలసి వచ్చింది. ఈ వ్యక్తికే దైవ సహాయ సహకారములు అందుచున్నవని, ఇతడు స్థాపించిన జమాఅత్‌యే సత్యమైన జమాఅత్ అని అల్లాహ్ తాలా ఆనాడే నాకు స్వప్నములో సమాధానం ఇచ్చాడని నేను అర్థం చేసుకున్నాను. మరల ఆమె ఇలా తెల్పినది. నేను రోదిస్తూ ఆ చిత్ర పటమును ఉద్దేశించి ఇలా అన్నాను. "నేడు మీరే ఇస్లాంను రక్షిస్తున్నారు, క్రైస్తవుల పన్నాగాలను అంతం చేస్తున్నారు. మీరే సత్యమైన మసీహ్ మౌఊద్, మీరే సత్యవంతులైన ఇమాం మహ్దీ, నేను మిమ్ములను బలపరుస్తున్నాను. నీ బైఅత్ పరంపరలో చేరుతున్నాను." కాని అప్పటి వరకు మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి బైఅత్ తప్పకుండా చేయాలనే విషయం నాకు తెలియదు. నేను ఈ చానల్ గురించి, ఈ జమాఅత్‌ను గూర్చి నా బంధువు మిత్రులకు తెలుపగా వారు ఏ మాత్రం ఆసక్తి చూపలేదు. నేను , నా సోదరి మా పిన్నమ్మ చాలా రోజులు ఎం.టి.ఏ చూసిన తరువాత బైఅత్ చేయాలని నిశ్చయించుకున్నాము. ఆ తరువాత మా అమ్మ, సోదరుడు మరియు ఇతర బంధు మిత్రులు కూడ బైఅత్ చేశారు. వారి పేరు ఘని ఉల్ ఇజాన్.

ఈజిప్ట్‌కు చెందిన ఒక మిత్రులు సయీద్ రుఖా గారు ఇట్లు తెల్పుచున్నారు. అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి పరిచయం కాని సమయానికి కొంత కాలం పూర్వం నేను ఒక స్వప్నమును చూశాను. అందులో నేనొక మైదానంలో ఉన్నాను. ఆ మైదానంలో అందమైన ఒక గూడారం ఉంది. ఆ గూడారం బయట దాని రక్షణకై అనేక మంది నిలబడిఉన్నారు. వారిలో ఒకరు నీవు ఇక్కడికి ఎలా వచ్చావు? అని నన్ను ప్రశ్నించెను. అందుకు నేను ఇక్కడికి ఎలా చేరుకున్నానో నాకే తెలియడం లేదు కాని, ఈ గూడారంలో ఎవరు ఉన్నారో మాకు కూడ చెప్పండి అని నేను వారితో అన్నాను. అందుకు ఆ రక్షకుడు ఈ గూడారంలో అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఉన్నారని నాకు తెలిపిరి. ఈ విషయము వినగానే నాకు ఎంతో ఆనందము, భయం కలుగసాగాయి. ఎందుకనగా నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఉన్నటు వంటి ఇంతటి మహోన్నతమైన స్థావరానికి ఎలా వచ్చాను అనే విషయం నాకు అర్థం కావడం లేదు. ఇంతలోనే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి మధుర, మనోహరమైన మాటలు వినిపించాయి. వారు (స) ఇలా అన్నారు: " నీవు నన్ను గౌరవించి అభిమానిస్తున్నావా?, అయితే షీమాను ఎందుకు విడిచి వచ్చావు? ఆమె వస్తుంది, సిద్దము కమ్ము." అప్పుడు ఆ గూడారము యొక్క ద్వారము తెరచుకొన్నది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆకాశ దైవిక వస్త్రములతో బయటకు వచ్చారు. మరో వైపు నుండి షీమా అనే బాలిక స్కూల్ యూనిఫారం ధరించి వస్తుంది. అక్కడ ఉన్న రక్షక బటులందరు ఇరువైపుల నిలబడి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు మరియు షీమా అనే బాలికకు స్వాగతం పలుకుచున్నారు. మరల వారిలా తెలిపారు: అప్పటికి నాకు ఆ స్వప్నముపై నమ్మకము కలుగలేదు. నా స్వప్నములోకి షీమా అనే బాలిక రావడం, ఇదొక సాధారణమైన కలయనే నా భావనకు మిక్కిలి బలం చేకూరింది. తరువాత తెలిసినదేమనగా, ఆ బాలిక స్వప్నములోకి రావడం, ఈ స్వప్నమునకు తరువాత వచ్చిన స్వప్నములు సత్య నిదర్శనముగా మారాయి. మరల వారిలా తెల్పినారు: నేను ఆ స్వప్నమును పట్టించుకోలేదు, దానిని గూర్చి ఎవరికి చెప్పలేదు. దానిపై నాకు నమ్మకం లేదు. నా స్వప్నములోకి ఆ అమ్మాయి రావడం అంటే అది చెడు స్వప్నము అని భావించాను. అందువలనే నేను ఎవరికి ఆ స్వప్నమును గూర్చి చెప్పలేదు. కాని ఆ తరువాత కొన్ని రోజులకు నేను మరొక స్వప్నమును చూశాను. ఆ స్వప్నమునకు, మొదటి స్వప్నమునకు చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి. నేను ఒక గోదుమ రంగు వ్యక్తిని చూశాను. వీరేవరు? అని నేను అడిగాను. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని నాకు తెలుపడం జరిగింది. కొద్ది సేపటి తరువాత వారు మరణించిరి, వారిని సమాధి కూడ చేసిరి. ఆ తరువాత ఒక పెద్ద వెండి కుప్పలో నుండి ప్రజలు బకీట్లతో ఏదో తోడి వారి సమాధిపై పోస్తున్నారు. నా పూర్వ అలవాటు ప్రకారం నేను ఈ స్వప్నముపై కూడ ఎలాంటి శ్రద్దను కనబర్చలేదు. ఎందుకనగా నాకు స్వప్నములపై నమ్మకము కుదరడం లేదు. అంతేగాకుండా ఇలాంటి విషయాలను గూర్చి నేను ఎప్పుడు వినలేదు. కాని ఈ రెండు స్వప్నములు నన్ను ఆలోచింప జేశాయి. ఎందుకనగా ఆ రెండు కలలో నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూశాను. కాని రెండు కలలో వారు (స) వేరు వేరుగా కనిపించారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఒకే రూపం ఉంటుంది కాదా? అని నేను ఆలోచించేవాడిని. ఒకవేళ నా కలలు నిజమైనవే అయినచో వారికి రెండు రూపాలు ఎందుకు ఉంటాయి?, అని నేను మరల ఆలోచించ సాగాను. మరల వారిలా అన్నారు: కొన్ని రోజుల తరువాత నేను ఒక పుస్తక దుకానంలో పని చేస్తుండగా, కొన్ని పుస్తకాలను నేను శుభ్రం చేస్తున్నాను. పాత వార్త పత్రికలను, సంచికలను వరుసగా పేరుస్తున్నాను. ఒక పత్రిక పేజిపై ఒక ఫోటోను చూశాను. అది ఒక బాలిక ఫోటో. ఆ బాలిక సాధారణ బాలిక కాదు. నేను కలలో చూసిన షీమా అనే బాలిక. నేను నిరక్ష్యరాసుడిని అయినందున నా మిత్రులకు ఆ ఫోటో చూపించి ఈ బాలికను గూర్చి ఏమి వ్రాసి ఉందో తెలుపమన్నాను. అందుకు వారు ఈ బాలిక కొంత కాలం క్రితం ఉగ్రవాదుల చేతిలో మరణించింది అని నాకు తెలిపారు. నేను చదువుకోనందున వార్తలను గూర్చి అంతగా పట్టించుకునే వాడిని కాదు. అందుచేత ఈ ఘటన గూర్చి నాకు తెలియదు. కాని షీమా ఫోటోను చూసిన తరువాత నా మొదటి కల నిజమైనదని ఆ బాలిక నా కలలోకి రావడమే ఆ కల సత్యమవుటకు నిదర్శనమని తెలుసుకున్నాను. ఈ ఘటణ తరువాత నా రెండవ కల కూడ సత్యమైనదే అని గ్రహించాను. కాని నాకు అర్థం కాని విషయం ఏమిటనగా, ఒకవేళ రెండో కల కూడ నిజమే అయినచో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారికి విభిన్న రూపాలు ఉండడంలో అర్థం ఏమిటని ఆలోచించసాగాను. మరల కొన్ని సంవత్సరాలు గడిచిన తరువాత ఒకరోజు నేను టి.వి చానల్స్‌ను మారుస్తుండగా ఎం.టి.ఏ చానల్ కనబడింది. అందులో అల్ అహ్‌వారుల్ ముభాషిర్ అనే కార్యక్రమము ప్రసారమవుచున్నది. ఆ కార్యక్రమములో మసీహ్

(అ) మరణం గురించి చర్చిస్తున్నారు. ఆ చర్చను నేను చాలా ఆశ్చర్యముతో విన్నాను. కొంత సమయం తరువాత షరీఫ్ ఉదాహ్ గారు ఈ కార్యక్రమపు విరామ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి అరబి పద్యాలు విందామని అన్నారు. ఆ అరబి పద్యాలతో పాటు ఒక వ్యక్తి ఫోటోను కూడ చూపించడం జరిగింది. ఆ ఫోటోను చూసి నేను ఆశ్చర్యమునకు గురి అయ్యాను. ఆ ఫోటో నేను కలలో చూసిన వ్యక్తి ఫోటో. ఈ విషయం నాపై బహిర్గతము అయినా తరువాత కూడ నేను ఈ వాస్తవమును ఎవరికి తెలుపలేదు. నాభార్యతో కలసి ఎం.టి.ఏ చూడడం ప్రారంభించాను. నెల రోజుల తరువాత ఈ జమాఅత్‌ను గూర్చి నీ అభిప్రాయము ఏమిటని? నేను నా భార్యను అడిగాను. అందుకు నా భార్య ఈ జమాఅత్ సత్యమైనదని, నిజమైనదని భావిస్తున్నట్లు నాకు సమాధానం ఇచ్చింది. ఆ తరువాత నేను చూసిన కలలను గూర్చి ఆమెకు పూర్తిగా విడమర్చి చెప్పాను. అందులో నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను చూశాను. వారినే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అని నాకు తెలుపబడిందని, ఎందుకనగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి నిజమైన అభిమానులు వీరే అని, కావున మసీహ్ మౌవూద్ గారి రాకడ ప్రవక్త (స) గారి రెండవ రాకడతో సమానము అని నేను నా భార్యకు తెలిపాను. మరల వారిలా అన్నారు: మేము 8 నెలల పాటు క్రమం తప్పకుండా ఎం.టి.ఏ చూసేవారము, కాని ఇంకా బైఅత్ చేయలేదు. ఒకరోజు నా భార్య నాతో మీరు ఇంకా బైఅత్‌కు సిద్ధముగా లేరా? అని నన్ను ప్రశ్నించింది. అందుకు నేను సిద్ధముగానే ఉన్నాను అని సమాధానం ఇచ్చాను. మరల రెండు వారాల తరువాత మీరు బైఅత్ చేయుటకు ఇంకా సిద్ధముగా లేరా? అని మరల నన్ను నిలదీసింది. అప్పుడు కూడ నేను సిద్ధముగానే ఉన్నాను అని సమాధానం ఇచ్చాను. అందుకు ఒకవేళ నీవు సిద్ధముగా లేనిచో నేను ఒంటరిగానైన బైఅత్ చేస్తానని నాతో చెప్పింది. ఇలా నా భార్య ఒత్తిడితో జమాఅత్ సభ్యులను సంప్రదించి మేము ఇరువురము బైఅత్ చేశాము. ఇలా స్త్రీలు కూడ కొన్ని సందర్భాల్లలో పురుషులకు ధైర్యం చెప్పి వారిని సన్మార్గాంలో నడిపించుటకు కారకులగుతారు.

ఆయివరి కోస్ట్ నుండి మన ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు: కౌచాలో అనే గ్రామ ప్రజలు తమ గ్రామములో ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. మరుసటి రోజు ఒక బృంధంతో ఆ గ్రామము చేరుకొని ఇషా నమాజ్ తరువాత ప్రచార కార్యక్రమమును నిర్వహించాము. రాత్రి 10 గంటకు ప్రారంభమైన ప్రశ్నోత్తరాల కార్యక్రమము ఉదయం 3 గంటల వరకు కొనసాగింది. అందులో ముసల్మానులు, క్రైస్తవులు, విగ్రహారాధన చేసే ఇతర మతాల వారు కూడ పాల్గొన్నారు. (ఆఫ్రీకా వారు మామూలు గానే జమాఅత్‌ను స్వీకరిస్తారని అనేకులు భావిస్తుంటారు. కాని ఇక్కడ ప్రశ్నోత్తరాల కార్యక్రమము చాలా సుదీర్ఘముగా కొనసాగింది.) గ్రామ పెద్ద మిస్టర్ దయోమెండ్ గారు కూడ ప్రచార కార్యక్రమమును పూర్తిగా విన్నారు. అల్లాహ్ దయ వలన ఆ కార్యక్రమము తరువాత 160 మంది బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. మరల వారిట్లనిరి: ఉదయం 8 గంటలకు ఆ గ్రామ పెద్దను కలుసుకొనుటకు వారి ఇంటికి వెళ్ళినప్పుడు, వారు ఒక సంవత్సరము క్రితం చూసిన ఒక కలను మాకు వినిపించారు. ఆ స్వప్నమును వారు ఇలా వివరించారు. వారు తమ ఇంట్లో ఉండగా రెండు తెల్లని విమానాలు వచ్చాయి. ఒక విమానం గ్రామము బయటి నుండి వెళ్ళగా మరొకటి వారు ఉంటున్న గృహమునకు సమీపంలో గల ఒక చెట్టుపై ఆగింది. వారు నిచ్చెన ద్వారా విమానం వద్దకు చేరుకోగా, అందులో కొందరు ముసల్మానులు ఉన్నారు. ఆ ముసల్మానులు వారికి ఒక పుస్తకమును అందించగా వారు దానిని తీసుకొని క్రిందికి దిగగానే అది బంగారములా మారిపోయింది. ఇంతలోనే అజాన్ వినిపించింది, వారు మేలుకున్నారు. మరల ఆ గ్రామ పెద్ద ఇలా తెలుపెను. నేను ఈ స్వప్నమును అనేక మంది మౌల్వీలకు వినిపించాను, కాని ఎవ్వరు కూడ ఈ స్వప్నమునకు సరైన అర్థం చెప్పలేదు. మరొక మౌల్వీ కలలో బంగారంను చూడడం మంచిది కాదని చెప్పాడు. పైగా నాకు ఒక కిలో బంగారం ఇచ్చినచో నీకు కల్గిన దోషం నుండి విముక్తి లభిస్తుందని సలహా ఇచ్చాడు. ఆ తరువాత నీవు అంత బంగారమును ఇవ్వలేవు కాని ఒకవేళ నీవు 20వేల ఫ్రాంక్‌లు నాకు ఇచ్చినచో నేను నీకు పట్టిన దోషమును దూరం చేయదునని మళ్ళీ సలహా ఇచ్చెను. మరో మౌల్వీ రెండు మేకలను సద్ఖా ఇవ్వమని సూచించాడు. కాని చివరికి మన ముబల్లిఘ్ గారు వారి కలకు అర్థంను వివరించారు. రెండు తెల్లని విమానాలు అనగా రెండు తెల్లని కార్లు అని అర్థం, అందులో ఒక కారు మీ గ్రామము వరకు వచ్చింది కాని, మీ ఇంటి వరకు రాలేదు. అది అమీర్ సాబ్ కారు. వారు మీ ఇంటికి రాకముందే ఏదో పని వలన మీ గ్రామ పొలిమేరల నుండే వెళ్ళిపోయారు. మరో కారు మాత్రం మీ ఇంటి వరకు వచ్చింది. అది నా కారు. నిచ్చెన వేసుకొని పైకి ఎక్కడం అంటే మీరు ఉదయం మూడు గంటల వరకు మా ప్రచారంను విన్నారు. దానిని తెలుసుకునే ప్రయత్నం చేశారు. రాబోవు మసీహ్ మౌవూద్ నిధులను పంచిపెట్టునని భవిష్యవాణి గలదు, ఆ నిధులు విజ్ఞానంతో కూడుకున్నవి కావున అవి పుస్తక రూపకంలో మీకు అందించడం జరిగింది. ఆ గ్రామ పెద్ద ఈ అర్థం విన్న వెంటనే ఆశ్చర్యమును వ్యక్తపరుస్తూ, వెంటనే అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఆపై బహుదైవారాధనను పూర్తిగా విడిచిపెట్టినాడు. ఇలా అల్లాహ్ తాలా బహుదైవారాధులకు కూడ సన్మార్గమును చూపుతాడు.

ఫ్రాన్స్‌కు చెందిన మరొక మహిళ నాదియా గారు ఇలా వ్రాస్తున్నారు: నా కుటుంబీకులు చాలా కాలం క్రితం అహ్మదియ్యత్‌ను స్వీకరించినను నేను మాత్రం ఇంకా బైఅత్ చేయలేదు. కొన్ని రోజుల క్రితం అహ్మదీయులపై జరుగుచున్న దౌర్జన్యాల వీడియోలను టి.విలో చూసిన తరువాత నేను చాలా ప్రభావితురాలిని అయ్యాను. పైగా ఆ వీడియో నాలో ఆలోచనలను కూడ కలిగించింది. ఆ తరువాత నేను వర్తమాన ఖలీఫాల జుమా ప్రసంగాలను వినడం ప్రారంభించాను. ఇలా నిజమైన ఇస్లాం బోధనలు నెమ్మదినెమ్మదిగా నన్ను ప్రభావితం చేయసాగాయి. అప్పుడు ఓ అల్లాహ్ ! నాకు సన్మార్గం చూపమని నేను దుఆలు చేయడం ప్రారంభించాను. ఇలా కొనసాగుచుండగా ఒక రాత్రి నేను ఫ్రాన్స్‌లో ఉన్న ముబారక్ మస్జిద్‌లోని గ్రంథాలయములో కూర్చొని ఉన్నాను. మరణించిన మా నాన్నగారు వచ్చి నాకు ఖుర్‌ఆన్‌ను బహూకరించారు. మరియు దానితో పాటు ఒక డ్యాకుమెంట్రిని కూడ ఇచ్చారు. ఈ కలను చూసిన తరువాత నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించాను. నా తండ్రి నాకు ఇచ్చిన డ్యాకుమెంట్రి అంటే బైఅత్ ఫాం అని నేను అర్థం చేసుకున్నాను.

అల్ జజాయిర్‌కు చెందిన రిజ్వాన్ గారు ఇట్లు వ్రాసారు. అహ్మదియ్యత్‌ను గూర్చి పరిచయం అయిన తరువాత నేను ప్రతి రోజు ఎం.టి.ఏ నే చూసేవాడిని. మా కుటుంబీకులు ఆ చానెల్‌ను చూడకూడదని అడ్డుకునేవారు. ముందుగా మాటలతో చెప్పి, ఆ తరువాత గట్టిగా హెచ్చరించడం మొదలు పెట్టారు. నేను ఈ పరిస్థితిని చూసి దైవాన్ని సహాయమును అడుగగా, ఒక రాత్రి కలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మరియు ఐదుగురు ఖలీఫాలు మా ఇంటికి వచ్చారు. నేను వారి మధ్యలో కూర్చున్నట్లుగా ఆ కలలో చూసాను. ఇది సంక్షిప్తమైన కలయే అయినా కూడ ఇందులో ఒక స్పష్టమైన సందేశము గలదని నేను భావించాను. ఈ కలను గూర్చి నేను మా కుటుంబీకులకు చెప్పగా ఇదోక సాధరణమైన కలయని, నీవు ఎక్కువగా ఆ జమాఅత్‌ను గూర్చియే ఆలోచిస్తున్నావు కావున నీకు ఇలాంటి కలలు వస్తున్నాయని సమాధానం ఇచ్చారు. నేను వారి మాట నిజమేనని నమ్మినాను. కాని నేను ఒకరిని పిలుస్తే మరొకరు రావటం ఏమిటని ఆలోచించసాగాను. ఇది అసాధ్యం అయినప్పుడు నేను అల్లాహ్ నుండి మార్గదర్శనమును కోరగా, షైతాన్ నుండి సమాధానం ఎందుకు వస్తుందని గ్రహించాను. ఆ తరువాత చివరికి 2009లో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించాను.

ఇలాంటి సంఘటనలు అనేకముగా ఉన్నాయి గాని, నేను మాత్రం ఇక్కడ కొన్నింటిని మాత్రమే ప్రస్తావించాను. ఇలాంటి ఘటనలు క్రొత్తగా జమాఅత్‌లో చేరినవారి విశ్వాసాన్ని పటిష్టము చేస్తాయి. స్వచ్ఛతను, విశ్వసనీయతను పెంచుతాయి. అలాగే పూర్వ అహ్మదీయుల విశ్వాసాలను పెంచుటలో కూడ దోహదపడుతాయి.

**మీరు ఐదు పర్యాయములు నమాజ్ సల్పుటను తమ జీవిత లక్ష్యముగా మార్చుకోవలెను.**
**నవయువకులు, యవ్వనంలోకి అడుగిడుతున్న బాలలు ఎల్లప్పుడు మంచి స్నేహితులను ఎంచుకోవలెను. మంచి వారి సన్నిహిత్యంలో ఉండుటకు ప్రయత్నించవలెను.**
**ఓరచూపులు చూడకుండా తమ దృష్టిని నేలపై కేంద్రీకరించాలని పురుషులను కూడ ఆదేశించడమైనది. అంతేగాకా తమ మనస్సులో, మేథస్సులో చెడు ఆలోచనలు, తప్పుడు పనులు కలుగకుండా పవిత్రముగా ఉంచుకొనుటకు ప్రయత్నించవలెను.**
**పవిత్రతను అలవర్చుకోవడం ప్రతి యువకుని విశిష్ట లక్షణం, గుణం. వీటి ద్వారా మీరు ఆధ్యాత్మిక ప్రగతిని సాధించెదరు.**
**ప్రతి పదవిదారుడు తమలో వాస్తవమైన విధేయత భావమును కల్గి ఉండాలి. ఏ అహ్మదీయుడు కూడ గర్వుడిగా, జగడమాడు వాడిగా, కోపిష్టిగా ఉండకూడదు.**

లండన్
ఎం.ఏ 21-09-2017

ప్రియమైన భారతదేశ యువకులారా! బాలలారా!

**అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు.**

నాకు మిక్కిలి ఆనందంను కల్గించు విషయమేమనగా, ఈ సంవత్సరము కూడ మీ అందరికి మీ శాఖల పరమైన వార్షిక సమావేశాలు నిర్వహించుకునే భాగ్యము లభిస్తుంది. మీ ఈ నిర్వాహణలో అల్లాహ్ తాలా అన్ని రకాల శుభములను చేకూర్చుగాకా!, అంతేగాకా సమావేశాలలో పాల్గొనే వారందరిపై చక్కటి ప్రభావాన్ని చూపునుగాకా!. ఆమీన్.

ఈ సందర్భమును పురస్కరించుకొని ఒక సందేశమును పంపమని నన్ను కోరడమైనది. కావున ఈ సందర్భమున నేను మీకు కొన్ని సూచనలు, సలహాలు ఇవ్వదలిచాను. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లోని అల్ మోమినూన్ అధ్యాయములో సాఫల్యము పొందు విశ్వాసుల కొన్ని లక్షణాలను గూర్చి పేర్కొనడం జరిగింది. అవి ఏమనగా, వారు వినయ, విధేయతలతో తమ ప్రార్థనలు సల్పుదురు. అనవసరపు విషయములను మాట్లాడరు. తమ మర్మాంగములను బహిర్గతము కాకుండా జాగ్రతలు చేపట్టుదురు. తమ న్యాసములను, వాగ్దానములను నెరవేర్చుట వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చెదరు. తమ నమాజ్‌లను సమయానుకూలముగా క్రమం తప్పకుండా సల్పుదురు.

గుర్తుంచుకోవలసిన విషయం ఏమనగా, మీరందరు అహ్మదీయ ముస్లిం జమాఅత్‌కు చెందిన యువకులు. మీరు మీ సమావేశాలలో, మీ వేడుకలలో ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత ఇచ్చెదమని ప్రతిజ్ఞ చేస్తుంటారు. అందుకోసం ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించెదము అనే నమ్మకాన్ని కల్పించాలి. ఎందుకనగా ఇదొక ఆధ్యాత్మిక తేజస్సు. ధర్మమును ప్రపంచముపై ఏ విధముగా ప్రాధాన్యత ఇవ్వవలెనని వాస్తవాన్ని ఈ పవిత్ర ఖుర్ఆన్‌యే మనకు నేర్పుతుంది. అంతేగాకా సఫలీకృతులయ్యే విశ్వాసులు ఎల్లప్పుడు భక్తి, శ్రద్ధలతో నమాజ్‌లు సల్పుదురని కూడ బోధిస్తుంది. కావున మీరు కూడ ఐదు పర్యాయములు నమాజ్ సల్పుటను తమ జీవిత లక్ష్యముగా మార్చుకోవలెను. సాధ్యమైనంత వరకు సామూహికముగా నమాజ్ సల్పుటకు ప్రయత్నించవలెను. ఎందుకనగా వ్యక్తిగతముగా సల్పిన నమాజ్ కన్న సామూహికముగా సల్పిన నమాజ్‌కే ఎక్కువ పుణ్యఫలము లభిస్తుంది. సామూహిక నమాజ్ వలన ఐఖ్యత, కలిసికట్టుగా ఉండే అవకాశాలు ఏర్పడును. సామూహికత వలన విశ్వాసుల శక్తి, యుక్తులు కూడ బహిర్గతమవుతాయి.

అంతేగాకా ఈ సమావేశాలు పుణ్యకార్యములలో, సత్కార్యములలో పరస్పరం ప్రగతి చెందుటకు దోహదపడుతాయి. నవయువకులు, యవ్వనంలోకి అడుగిడుతున్న బాలలు ఎల్లప్పుడు మంచి స్నేహితులను ఎంచుకోవలెను. మంచి వారి సన్నిహిత్యంలో ఉండుటకు ప్రయత్నించవలెను. సామాజిక మాధ్యమాలను మరియు అంతర్జాలము (ఇంటర్నేట్) లను అధికులు తప్పుడు మార్గంలో ఉపయోగిస్తున్నారు. ఒకవేళ ఏదేని విషయం కాని, ఏదేని అలవాటు గాని నష్టమును కల్గిస్తున్నచో అది పవిత్ర ఖుర్ఆన్ ప్రకారం అయిష్టమైన చర్యగా లెక్కించబడుతుంది. ఒక విశ్వాసి లక్షణం ఏమనగా ఇలాంటి అయిష్టపూరిత చర్యల నుండి ఎల్లప్పుడు తనను తాను దూరముంచుకొనును. అదే విధముగా తమ ఖిడియంను, లజ్జను పరిరక్షించుకోవడం కూడ పురుషుల లక్షణం. ఓరచూపులు చూడకుండా తమ దృష్టిని నేలపై కేంద్రీకరించాలని పురుషులను కూడ ఆదేశించడమైనది. అంతేగాకా తమ మనస్సులో, మేథస్సులో చెడు ఆలోచనలు, తప్పుడు పనులు కలుగకుండా పవిత్రముగా ఉంచుకొనుటకు ప్రయత్నించవలెను. ఇస్లాంలో పేర్కొనబడిన సూత్రాలన్ని, ఎంతో వివేకవంతమైనవి, పటిష్టవంతమైన పునాదులపై ఆధారపడి ఉన్నవి. ఓరచూపును నిషేదించి ఇస్లాం మనస్సును అదుపులో పెట్టుకొను విధానంను నేర్పినది. కావున గుర్తుంచుకోవలసిన మరో ముఖ్యవిషయమేమనగా, పవిత్రతను అలవర్చుకోవడం ప్రతి యువకుని విశిష్ట లక్షణం, గుణం. వీటి ద్వారా మీరు ఆధ్యాత్మిక ప్రగతిని సాధించెదరు.

ప్రతి పదవిదారుడు తమలో వాస్తవమైన విధేయత భావమును కల్గి ఉండాలి. ఏ అహ్మదీయుడు కూడ గర్వుడిగా, జగడమాడు వాడిగా, కోపిష్టిగా ఉండకూడదు. అహ్మదీ యువకులు మన జమాఅత్ ఆధ్యాత్మిక సైన్యపు రెండవ భాగముగా లెక్కింపబడును. ఒకరోజు తప్పకుండా మీరు మొదటి భాగములో లెక్కించబడుదురు. పెద్ద పెద్ద బాధ్యతలను నెరవేర్చుటకు మీరు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండవలెను. జమాఅత్ యొక్క ఏ సేవను కూడ మీరు తక్కువగా అంచనా వేయకూడదు. దానిని మహా భాగ్యముగా, దేవుని అనుగ్రహముగా భావించుము. ఇతరుల కొరకు ఒక ఆదర్శవంతుడిగా వ్యవహరించుము. ఫలితముగా అన్ని ప్రాంతాలలో తమ సమయమును, ధనమును, గౌరవమును త్యాగము చేయుటకు సిద్ధముగా ఉండే సామార్థ్యం కల్గిన యువకులు అధిక సంఖ్యలో పుట్టుకొచ్చెదరు. కావున మీరు మీ బాధ్యతలను ఎంతో శ్రద్ధతో, బాధ్యతతో, విశ్వాసభరితముగా నిర్వహించుటకు ప్రయత్నించుము. అంతేగాకా పరస్పర సోదరభావం కూడ పెంపొందిచుటకు కూడ ప్రయత్నించుము. ప్రతి ఖాయిద్ (నాయకుడు) యువకులతో, ప్రతి నాజిం (కార్యదర్శి) బాలలతో ప్రత్యక్ష పరిచయంను ఏర్పర్చుకోవాలి. వారికి చేయుతను అందించుటకు, వారికి మార్గదర్శనము చేయుటకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి. వారిని జమాఅత్‌తో అనుసంధానము చేయుటకు ప్రయత్నించవలెను.

చివరిగా తెల్పునదేమనగా, ప్రతి యువకుడు, బాలుడు సత్కార్యములో ముందుండవలెను. అల్లాహ్ మీ అందరికి ఇందుకు అనుగుణమైన భాగ్యమును కల్గించుగాకా!. (ఆమీన్).

ఇట్లు
మీ ఖలీఫతుల్ మసీహ్
**మిర్జా మస్రూర్ అహ్మద్.**
ఐదవ ఉత్తరాధికారి.

( 16 వ పేజి తరువాత చదువుము)

యువకులను మనము ఏవిధముగా జల్సా కార్యక్రమాలలో, పనులలో భాగస్వాములము చేయగలము అనే విషయంపై కబాబీర్ అధ్యక్షుల వారితో చర్చించండి.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఈ విధముగా సూచించిరి: మీ యువకులు మస్జిద్‌కు వచ్చి నమాజ్ సల్పేలా, క్రమం తప్పకుండా ఎం.టి.ఏ కార్యక్రమాలు చూసేలా, నా జుమా ప్రసంగాలు, ఉపన్యాసములను వినేలా వారికి శిక్షణ ఇవ్వగలరు.

కబాబీర్ బృంధంతో హుజూర్ గారి భేటి 11 గంటల 50 నిమిషముల వరకు కొనసాగింది. భేటి తరువాత బృంధ సభ్యులందరు కుటుంబాల వారిగా హుజూర్ అన్వర్‌తో కలసి ఒక ఫోటో తీయించుకునే భాగ్యమును పొందారు.

చదువుకునే విద్యార్థులందరికి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రేమతో పెన్నులను, చిన్న పిల్లలకు చాక్లేట్స్‌ను పంచిపెట్టారు.

గ్యాంబీయాకు చెందిన వ్యవసాయ మంత్రివర్యులు హుజూర్ గారితో భేటి:

కబాబీర్ బృంధంతో భేటి అయినా తరువాత హుజూర్ అన్వర్ తమ కార్యలయమునకు వెళ్ళారు. అక్కడ ప్రోగ్రాం ప్రకారం గాంబియా నుండి వచ్చిన అక్కడి వ్యవసాయ మంత్రివర్యులు ఉమర్-ఏ-జాల్వీ గారు హుజూర్ అన్వర్‌ను మర్యాద పూర్వకముగా కలుసుకునే భాగ్యమును పొందారు.

ఈ క్రమంలో హుజూర్ అన్వర్ వారితో గాంబియాకు చెందిన వ్యవసాయ శాఖ తన స్వయం ప్రాతిపత్తిపై కొనసాగుతుందా? అని అడిగి తెలుసుకొనగా, అందుకు మంత్రి వర్యులు ఇంకా స్వయం ప్రాతిపత్తిపై కొనసాగడం లేదని సమాధానం ఇచ్చారు.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెల్పినారు. గాంబియా తన జనాబా ప్రాతిపధికలో, విస్తీర్ణంలో చిన్న దేశం, కావున వ్యవసాయ పరంగా అది స్వయం ప్రాతిపత్తిని కల్గి ఉండవచ్చును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గాంబియా అధ్యక్షుల వారిని ఉద్దేశిస్తూ ఇలా తెల్పిరి: మీరు ప్రణాళిక సిద్ధం చేయండి, పాకిస్తాన్ నుండి వ్యవసాయ విభాగంలో అనుభవం గలవారిని అక్కడికి పంపించ వచ్చును. వ్యవసాయ రంగంలో కూడ అధునాతన యంత్రాలను ఉపయోగించి లాభాలు ఆర్జించవచ్చును.

మరల హుజూర్ అన్వర్ ఇలా తెల్పిరి: గాంబియాలో మేము మీకు ఆదర్శవంతమైన గ్రామాలను ఏర్పాటు చేసి ఇచ్చెదము. ఒక విధముగా చెప్పదలచినచో గాంబియాలోని ఒక మారుమూల ప్రాంతములో ఈ ప్రణాళిక ఆచరించబడుతుంది. ఆయా ప్రాంతాలలో సూర్యరశ్మి ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ప్రతి ఇంటికి నీటి సౌకర్యం కల్పించడం కోసం పైపు లైన్‌లు వేస్తున్నారు. ఒక పెద్ద నీళ్ల ట్యాంక్‌ను నిర్మించడం జరుగుతుంది. వ్యవసాయ క్షేత్రం, యంత్రాల పరిరక్షణ, అందుకు తగిన శిక్షణ కార్యక్రమాలను నేర్పుటకు ఒక శాఖ పరమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుంది. పటిష్టమైన రహదారులు, రహదారులకు ఇరువైపుల వీది దీపాలను కూడ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఒకవేళ మస్జిద్ లేకున్నచో ఆ ఆదర్శగ్రామంలో మస్జిద్‌ను కూడ నిర్మించడం జరుగుతుంది.

ఈ విషయంపై మంత్రి వర్యులు మాట్లాడుతు, నేను మిమ్ములను ఎంతో గౌరవప్రధమైన స్థాయిలో చూస్తున్నాను. జమాఅత్ అహ్మదియ్యా వివిధ శాఖలలో గాంబియా దేశ ప్రజలకు ఎన్నో విధాలుగా సేవలందిస్తుంది. మేము వాటికి ప్రాధాన్యత ఇచ్చెదము. ఆపై మీకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము.

మరల జల్సా సాలాన విషయమును చర్చిస్తూ మంత్రి వర్యులు ఇలా మాట్లాడిరి: జల్సా ఏర్పాట్లు, క్రమ శిక్షణ ఎంతో భాగున్నాయి. 30 వేలకు పైగ జనులు ఒకే ప్రాంతములో ఎంతో సురక్షితముగా కూర్చున్నారు. ఎలాంటి తగాదలు, గొడవలు ఎక్కడ కనిపించలేదు. ఇలాంటి ప్రశాంతవంతమైన వాతవరణంతో నేను చాలా ప్రభావితుడిని అయ్యాను. నేను ఇక్కడ చాలా విషయాలను నేర్చుకున్నాను. గాంబియాలో కూడ ఇలాగే జల్సాలను నిర్వహించగలరు. మేము కూడ ఈ విధముగానే నడుచుకుంటాము.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు " ఇన్షా అల్లాహ్ నేను గ్యాంబీయా పర్యటనకు వచ్చెదను" అని తెల్పిరి.

మంత్రివర్యులు హుజూర్ అన్వర్ గారితో భేటి అయిన తరువాత తమ అభిప్రాయమును ఇలా తెల్పిరి: హుజూర్ అన్వర్ గారి జల్సా ప్రారంభపు ప్రసంగము ఎంతో ప్రభావితముగా, విజ్ఞాన భరితముగా ఉన్నది. జమాఅత్ అహ్మదియ్యా ఇమాం గారు వాస్తవానికి మానవజాతికి ఆదర్శవంతులు. మంత్రివర్యులు జల్సా ఏర్పాట్లను చూసి కూడ చాలా ప్రభావితుడయ్యెను. మరల ఇలా తెల్పిరి: నేటి కాలంలో చిరునవ్వు చిందిస్తూ ఒకరు మరొకరిని పలుకరించడం అసాధరణమైన విషయం. అతిథులకు ఆతిథ్యం ఇచ్చే విధానం ఎంతో శ్రేయష్కరమైనది. అన్నపానియాలు ఏర్పాట్లు ఎంతో అమోఘం, బసచేయుటకు చేసిన ఏర్పాట్లు, అతిథులను జల్సా ప్రాంగణం వరకు తీసుకువెళ్ళి, తీసుకువచ్చే విధానం అద్భుతం. ఈ జల్సాలో పాల్గొన్న తరువాత రాబోయే జల్సాలో కూడ పాల్గొనాలని, జల్సాలలో పదే పదే పాల్గొనాలనే ఆకాంక్షను పెంచుతున్నది. జమాఅత్ అహ్మదియ్యా ఇమాం గారు గాంబియాకు వచ్చి తమ శుభప్రదమైన పాదాలను మా దేశంలో మోపాలనేది నా బలమైన ఆకాంక్ష. నేను మాదేశం వెళ్ళిన తరువాత దేశ ప్రధానికి పూర్తి నివేధికను ఇస్తాను, హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్‌ను గాంబియాకు ఆహ్వానించాలని కోరుతాను. ఇన్షా అల్లాహ్. హుజూర్ అన్వర్ గారిని రాష్ట్ర ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరుగుతుంది. రాష్ట్రం మొత్తం ప్రోటోకాల్ ప్రకారం హుజూర్ అన్వర్ పర్యటన చేయుదురు.

మంత్రి వర్యులు హుజూర్ అన్వర్‌తో భేటి అయినా తరువాత ఎంతో హర్షం వ్యక్తం చేశారు. హుజూర్ అన్వర్‌తో కలిసిన తరువాత వారికి మనశ్శాంతి లభించినదని, హుజూర్ అన్వర్ గారి ప్రకాశవంతమైన ముఖమును వీక్షించడం ద్వారా మనస్సులో, మేధస్సులో ఒక అద్భుత అనుభూతి కల్గిందని కూడ వారు తెల్పిరి. మరల వారిట్లు తెల్పిరి: జమాఅత్ అహ్మదియ్యా ఇమాం ప్రపంచమంతటికి ఖలీఫా అయినప్పటికి ఎంతో వినయంతో నడుచుకుంటున్నారు. ఇంతటి ప్రేమాభిమానంలు, విధేయత కల్గిన వ్యక్తి ప్రపంచ ప్రజలందరి నాయకులు, అధికారులు అని ఆలోచించినచో నమ్మశక్యం కావడం లేదు.

హుజూర్ అన్వర్ గారితో మంత్రి వర్యుల భేటి 12 గంటల 10 నిమిషముల వరకు కొనసాగింది. భేటి తరువాత మంత్రివర్యులు హుజూర్ అన్వర్ గారితో ఫోటో తీసుకునే భాగ్యమును కూడ పొందారు.

హేటి బృంధంతో హుజూర్ అన్వర్ భేటి:

గ్యాంబీయా దేశ మంత్రివర్యుల భేటి తరువాత 12 గంటల 15 నిమిషాలకు హేటి నుండి వచ్చిన అతిథుల బృంధంతో హుజూర్ అన్వర్ భేటి అయినారు.

హేటి నుండి వచ్చిన అతిథులలో గౌ॥ జోసెఫ్ ఫీరే రిచార్డ్ డుప్లాన్ గారు హేటి దేశ అధ్యక్షుల వారి ప్రతినిధ్యం వహిస్తూ జల్సాలో పాల్గొన్నారు. వారితో పాటు మరొక అతిథులు గౌ॥ ఈవెన్స్ సౌఫ్రాంట్ గారు, హేటి దేశ ధార్మిక వ్యవస్థ అధ్యక్షుల వారు కూడ జల్సాలో పాల్గొన్నారు.

ఇరువురు అతిథులు జల్సా సాలాన ఏర్పాట్లను వీక్షించి ఈ ఏర్పాట్లు నమ్మశక్యం కాకుండా ఉన్నాయని తమ ఆశ్చర్యమును వ్యక్తపర్చారు. సేవకులందరిలో వినయ విధేయతలే కనిపించాయి. ఎంతో ఉత్తమమైన క్రమశిక్షణను కల్గి ఉన్నారు. నలువైపుల సోదరభావం పెంపొందినది. ఒకే చోట ఇంత మంది జనులు ఏకమైనా కూడ ఎలాంటి అపశ్రుతులు చోటు చేసుకోలేదు. ఎలాంటి పరస్పర వాగ్వివాదములు జరుగలేదు. ప్రజలు భోజన సమయాలలో కూడ ఎలాంటి త్రోపులాటలు చేసుకోవడం కనిపించలేదు. వారిలో ఒకరు మరొకరికి తమపై ప్రాధాన్యత నిచ్చుకొనుచుంటిరి. మా ఈ ప్రయాణం అహ్మదియ్యత్ యొక్క వాస్తవిక ముఖమును మాకు చూపించినది. నేను జమాఅత్ అహ్మదియ్యాను ఎంతో ప్రశంసిస్తున్నాను. ఈ ఒక్క జమాఅత్ ఇతర ధర్మాల వారితో కలసి పని చేయగలదని నేను నిస్సందేహముగా తెల్పుచున్నాను.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఇలా తెల్పిరి: మీరు జల్సాలో పాల్గొన్నందుకు మీకు కృతజ్ఞతలు. అందుకు అతిథులు హుజూర్ అన్వర్‌తో " మీరు మమ్ము జల్సాకు ఆహ్వానించినందుకు, మాకు అతిథి మర్యాధలు చేసి మమ్ము గౌరవించినందుకు మీకు ప్రత్యేకముగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము" అని సమాధానం ఇచ్చిరి.

హుజూర్ అన్వర్ గారు ఇలా తెల్పిరి: హేటిలో జమాఅత్ అహ్మదియ్యా ఇంకా రిజిష్టర్డ్ కాలేదు. ప్రస్థుతం మీ ప్రభుత్వం ఈ విషయంను పరిశీలిస్తుంది. జల్సాలో 30 వేలకు పైగా ప్రజలు పాల్గొనడంను మీరు మీ కన్నులతో స్వయముగా వీక్షించారు. ప్రతి ఒక్కరు ఇతరులను చిరునవ్వుతో పలుకరించు కొనుచున్నారు. పరస్పరం ప్రేమానురాగాలతో కలసిమేలసి ఉన్న వాతవరణంను చూశారు. ఎలాంటి అల్లరులు, అలజడలు లేవు. ఒక ఐఖ్యత భావంను మీరు చూశారు. ప్రేమానురాగాలు, సోదరభావం, ఐఖ్యమత్యం, శాంతి సామరస్యతలు ఇవే ఇస్లాం యొక్క స్వచ్ఛమైన, వాస్తవమైన బోధనలు. **(రాభోవు సంచికలో)**

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 04-11 JAN 2018 Issue No. 1-2

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

# జల్సా సాలాన ఇంగ్లాండ్ 2017 సందర్భముగా సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి కార్యక్రమాలు.

## జమాఅత్ అహ్మదీయ మానవజాతి అంతటికి ఒక ఉదాహరణ.

**చికిత్స చేయకున్నను మెరుగు కావడం మొదలైనది. ఈ ఉత్తరము వ్రాయుచున్న సమయమున అతడు పూర్తిగా ఆరోగ్యముగా యున్నాడు.**

“ నిశ్చయముగా వారు ఈ వైభవోపేతమైన ఆధ్యాత్మిక కార్యనిర్వాహణ కోసం దేవుని ద్వారా ప్రత్యేకముగా సృష్టించబడ్డారు. వారి సంభాషణలు మహత్తరముగా, అసాధారణమైనవిగా, వివేకవంతముతో కూడి ఉన్నవి. పెదాలపై మంత్రముగ్ధులను చేయు చిరునవ్వు చిందిస్తుంది. ఫలితముగా వారితో భేటి అయ్యేవారు వారి శిష్యరికం పుచ్చుకుందురు. ఒకవేళ సత్యధర్మము ఏదైన ఉన్నచో అది కేవలం ఇస్లాం అహ్మదియ్య ధర్మమేనని నా హృదయం సాక్షమిస్తున్నది. ” **(హేటి దేశాధ్యక్షుల వారి ప్రతినిధి, జోసెఫ్ పేయిరీ రిచార్డ్ దుప్లాన్ గారు).**

“ జమాఅత్ అహ్మదియ్య యొక్క ఇమాం గారితో భేటి అయిన తరువాత వారు ఎంతో ఆధ్యాత్మిక వ్యక్తిత్వం గల వారనే భావన నాలో కల్గింది. ఇతరుల మనోభావాలను, ఉద్రేకములను తెలుసుకునే ప్రావీణ్యత వారికి కలదనుటలో ఎలాంటి సంశయం లేదు. వారు ఇంత పెద్ద జమాఅత్‌కు నాయకులైనప్పటికి వారిలో వినయం అధికముగా గలదు.” **(బుద్ధ ధర్మపు అనుచరుడు, ఉపాధ్యాయుడు, నరేష్ షక్య గారు.)**

“ ఇస్లాం అహ్మదియ్యత్ ఉన్న తరువాత కూడ ముసల్మానులు ఎందుకు తీవ్రవాదులుగా మారుచున్నారు అనే విషయం నాకు విచిత్రముగా గోచరిస్తున్నది. జమాఅత్ అహ్మదియ్య యొక్క ఈ శాంతి సందేశమును నేపాల్ దేశ నలుమూలల వరకు అందించవలసిన అవసరం ఎంతైన గలదు. జమాఅత్ అహ్మదియ్య మానవ జాతికే ఒక ఆదర్శం.” **(తత్వవేత్త, సైకాలజీ ప్రొఫేసర్, డాక్టర్ గోవిందా ఉపాధ్యాయేగారు. )**

“ జల్సా పరిసరాలు ఆధ్యాత్మికతతో నిండిఉన్నవి. సేవలందించే వారికి ఏదో ఒక తెలియని ఆధ్యాత్మిక శక్తి గలదు. దాని ఫలితముగా వారు ఇంతటి భారాన్ని, కష్టాన్ని ఎంతో ఓర్పుతో భరిస్తూ, ఆనందమును అనుభవిస్తూ, తమ విధులను నిర్వహించుటలో దోహదపడుచున్నది. నిశ్చయముగా ఇది ఆధ్యాత్మిక శక్తియే. నేడు జమాఅత్ అహ్మదీయలో కాకుండ మరేక్కడ ఈ దృశ్యం కనిపించదు. హుజూర్ అన్వర్ గారి వైభవమును ఎవరు అంచనా వేయలేరు. హుజూర్ గారితో కరచాలం చేసినచో ఒక ప్రేమ, అభిమానం, ఆత్మస్థైర్యం లభిస్తుంది. హుజూర్ అన్వర్ గారితో భేటి కావడం నేను నమ్మలేని సత్యం. హుజూర్ అన్వర్ ప్రసంగాలు నేటి ప్రపంచ సంక్లిష్ట సమస్యలకు పరిష్కారములు. ”
**(గబర్ థామస్ గారు, ప్రొటెస్ట్ చర్చ్ పాస్టరు.)**

**(నివేదిక : అబ్దుల్ మాజిద్ తాహిర్, ఎడిషనల్ వకీలు త్తబ్‌షీర్, లండన్.)**

**(జులై 31, 2017. సోమవారం.)**

ఈ రోజు కార్యక్రమము ప్రకారం కబాబీర్ (ఫలస్తీన్), గాంభీయా, హేటి, ఫలస్తీన్, కరోషియా, సైపర్స్, ఇండోనేషియా, నేపాల్, అమెరికా, హెంగీరీ మరియు దక్షణ కోరియా నుండి వచ్చిన అతిథులు మరియు బృంధాలు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బెనస్రిహిల్ అజీజ్‌తో భేటి కావడం కోసం సిద్ధంగా ఉన్నారు. ఈ భేటి కార్యక్రమము ఉదయం 11 గంటల 10 నిమిషాలకు ప్రారంభమైనది.

హుజూర్ అన్వర్‌తో కబాబీర్ బృంధపు భేటి.

కబాబీర్ (ఫలస్తిన్) నుండి ఈ సంవత్సరము 57 మందితో కూడిన ఒక బృంధం వచ్చినది. ఈ బృంధంతో హుజూర్ గారి భేటి కార్యక్రమము మహామూద్ ప్రాంగణములో ఏర్పాటు చేయడైనది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ బృంధ సభ్యులందరి క్షేమములు అడిగి తెలుసుకొనిరి. మరియు జల్సా కార్యక్రమాలను గూర్చి చర్చించిరి.

ఒక మహిళ తనను ఇలా పరిచయం చేసుకొనెను: నేను రెండవ సారి జల్సాలో పాల్గొన్నాను. మేమందరము జల్సాలో పాల్గొన్నందుకు మాకు ఎంతో ఆనందముగా ఉంది. జల్సా ఏర్పాట్లన్నియు చాలా భాగున్నాయి. మరల వారిట్లు తెల్పిరి: మా కుటుంబములో నేను ఒక్కరినే అహ్మదియురాలిని, మిగిలిన వారు భయభ్రాంతులకు గురి అవుచున్నారు. వారు అహ్మదీయ్యత్ స్వీకరించుటకు అల్లాహ్ అవకాశం కల్పించవలెనని దుఆ చేయమని కోరుకుంటున్నాను. అందుకు హుజూర్ అన్వర్ గారు ఇలా సమాధానం ఇచ్చిరి. “ అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా!. ”

మరొక మహిళ ఇలా పరిచయం చేసుకొనెను:హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారి ప్రసంగాలు మాకు ఒక నూతన విజ్ఞానాన్ని ప్రసాధించాయి. ప్రసంగాలన్నియు ఎంతో గొప్పగా గలవు. మేము ఎన్నో విషయాలను నేర్చుకున్నాము. మా విజ్ఞానం కూడ పెరిగింది.

మరొక సభ్యుడు ఇలా తెలిపెను: జల్సా సాలాన సమయంలో వర్షం కురిసింది. ఇందుకు ఏదైన ప్రత్యేకత ఉన్నదా? అని అడుగగా, హుజూర్ అన్వర్ గారు “ వర్షం శుభసూచకం, కరుణామయం. వర్షం కురిసిన కూడ జల్సా ఏర్పాట్లన్నియు నిరాటకంగా కొనసాగాయి. వర్షం ఎక్కడ ఆటంకముగా మారలేదు. ”

మరొక సభ్యుడు అరబ్ దేశాలలో నేడు ఏర్పడిన క్లిష్ట పరిస్థితులు, వారి మధ్య అంతర్గత యుద్ధాలు, అక్కడ జరుగుతున్న విధ్వాంసంను గూర్చి చర్చిస్తూ, ఈ యుద్ధాలు ఏ విధముగా అంతమొందుతాయని ప్రశ్నించిరి. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారు ఈ విధముగా సమాధానం ఇచ్చిరి: వాస్తవమేమనగా ఏ ఆయుధాలతో వారు యుద్ధాలు చేయుచున్నారో ఆ ఆయుధాలను వారికి దజ్జాల్ శక్తులు అమ్ముచున్నాయి. వాటికి కేవలం ధనమే లక్ష్యం. ఆయుధాలను ఎక్కడ ఉపయోగిస్తున్నారు అనే విషయం వారికి అవసరం లేదు. వారికి కేవలం ధనమును సంపాధించాలనే లక్ష్యము ఒక్కటే గలదు. అందుకే వివేకంతో ఆలోచించండని ముసల్మానులకు నచ్చజెప్పండి. వారు స్వయముగా తమ స్వహస్తాలతోనే తమను తాము నాశనం చేసుకుంటున్నారు. ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దజ్జాల్ శక్తుల నుండి దూరముండమని హితోపదేశం చేశారు. అందుకే ఈ కాలపు ఇమాం మరియు మసీహ్ మౌవూద్‌ను విశ్వసించినప్పుడే దజ్జాల్ మోసాల నుండి రక్షించబడుదురు. ఈ కాలపు ఇమాంను విశ్వసించనందుకే వారు దజ్జాల్ ఒడిలోకి చేరుతున్నారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కబాబీర్ సదర్ ఖుద్దాముల్ అహ్మదియ్య ( అహ్మదీయ యువకుల నాయకుడిని) ను ఉద్దేశించి ఇలా సలహా ఇచ్చిరి: కబాబీర్ జల్సా కార్యక్రమాలలో, నిర్వాహణ పనులలో యవకులను పాల్గొనునట్లు చేయగలరు. ఒక సదర్ గా యువకులను జల్సా విధులలో భాగస్వాములను చేయడం మీ బాధ్యత. జల్సా పనులలో వారిని చేర్పించాలి.

**( 15 వ పేజిలో చదువుము)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz